



మెదక్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

వివరాలు 2 లో



మనం మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం | 2 | జనవరి | 2018 పేజీలు : 16



- ఎన్సాన్‌పల్లిలో న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి హరీశ్‌రావుతో విద్యార్థి కోరిక

వివరాలు 2లో ..



సార్ మీతో ఫొటో దిగాలనేది నా కోరిక

సిద్దిపేట రూరల్, మనం న్యూస్

నూతన సంవత్సర వేడుకల్లో మంత్రి హరీశ్‌రావు పాల్గొని సందడి చేశారు. ఎన్సాన్‌పల్లి గ్రామంలో గురుకుల పాఠశాలలో జరిగిన ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రితో విద్యార్థిని దివ్య కంటతడి పెట్టింది. 'సార్ మీతో ఒక ఫొటో దిగాలని నా కోరిక.. చాలా సార్లు అనుకున్న నెరవేరలేదు అని విలపించింది. దీంతో మంత్రి హరీశ్‌రావు ఆ విద్యార్థిని ఓదార్చి ఫొటో దిగి సంతృప్తి పరిచారు.



ఆరుబయటే పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయులు


నీరుగారుతున్న ఎస్‌ఎంసీలు

- రికార్డులకే పరిమితమైన విద్యా కమిటీ సభ్యులు
- హాజరు డల్... శిక్షణ నిల్..
- జాడలేని ఎస్‌ఎంసీల సమావేశాలు
- పాఠశాలలపై కరవైన పర్యవేక్షణ
- సమస్యల వలయంలో ప్రభుత్వ పాఠశాలలు

వివరాలు 2 లో

మునిపల్లి, మనం న్యూస్

విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలల అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పాఠశాల నిర్వహణ కమిటీలను కొన్నేళ్లుగా అమలు చేస్తోంది. కమిటీలను ఎన్నుకోవడంతో పాటు సభ్యులకు పాఠశాలల అభివృద్ధి, ఇతర అంశాలపై శిక్షణ ఇస్తున్నారు.





డ్యాన్సు చేస్తున్న యువతి

కొత్త సంవత్సరంలో కొంగొత్తగా

- భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు
- 2018కి స్వాగతం పలుకుతూ మహిళల ముగ్గులు

వివరాలు 8లో..

గోవిందా... గోవిందా... వెంకన్న కరుణించేనా



- వైకుంఠపు ఆలయానికి పోటెత్తిన జనసందోహం
- జనవరి మొదటిరోజు వెంకన్నకు భక్తుల విన్నపాలు
- సెలవు రోజు కావడంతో భక్తుల రెట్టింపు
- సాయిబాబా, రామాలయంతో పాటు పలు ఆలయాల్లో భక్తుల రద్దీ

3లో ...

సార్ మీతో ఫొటో దిగాలనేది

నా కోరిక....

మొదటి పేజీ తరువాయి..........



విద్యార్థులకు బ్లాంకెట్‌లు పంపిణీ చేస్తున్న మంత్రి

చిన్నారులతో కలిసి కేకు కట్ చేసి ఆప్యాయంగా వారిని పలకరిస్తూ వారికి కేకు తినిపించారు. పాఠశాలలో చదువుతున్న 69మంది విద్యార్థినిలు రాబోయే పబ్లిక్ పరీక్షలో 10/10 గ్రేడ్ సాధిస్తామని మంత్రికి తెలిపారు. అందుకు మంత్రి స్పందిస్తూ 10/10 గ్రేడ్ సాధించినవారందరికి రూ. 51 వేల నగదు బహుమతి అందజేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా శంకరంపేట గ్రామానికి చెందిన గీత అనే విద్యార్థిని సభావేదికపై మాట్లాడి మంత్రితోపాటు అందరినీ ఆశ్చర్యానికి గురిచేయడంతో మంత్రి వెరీగుడ్ అంటూ రూ. 6 వేలు న్యూ ఇయర్ గిఫ్ట్‌గా ఇచ్చారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ విద్యార్థిని జ్వాల మాట్లాడిన మాటల్లో ఒక విశ్వాసం ఉందని, పట్టుదలతో చదివితే ముందు నిలుస్తామని, ప్రభుత్వ పాఠశాలలో చదివి ఐఏఎస్ అవుతానన్న ఆమె ఆత్మవిశ్వాసం చాలా గొప్పదని, ఆల్ ది బెస్ట్ అంటూ జ్వాలకు బెస్ట్ విషెస్ చెప్పారు. విద్యార్థులందరిలో శక్తిసామర్థ్యాలు ఉన్నాయని, క్రమశిక్షణ, పట్టుదల ఉండి అనుకున్నది సాధించాలని విద్యార్థినిలకు సూచించారు. అనంతరం విద్యార్థులకు బ్లాంకెట్‌లు పంపిణీ చేశారు.

-ఆ సన్నివేశం ఉద్వేగభరితం

రెసిడెన్షియల్ పాఠశాలో న్యూఇయర్ సెలబ్రేషన్స్‌లో పాల్గొన్న మంత్రి హరీష్‌రావును చూసి విద్యార్థిని దివ్య ఉద్వేగానికి లోనైంది. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన దివ్య ఉద్వేగానికి లోనై కంటతడి పెట్టుకుంది. స్పందించిన మంత్రి హరీష్‌రావు విద్యార్థిని అక్కున చేర్చుకొని కన్నీటిని తుడిచి విద్యార్థిని ఓదార్చుతూ నేనున్నా అంటూ ధైర్యం చెప్పి ఫోటో దిగారు. దీంతో దివ్య సంతోషించింది.

దళితులపై దాడి హేయమైన చర్య

దుబ్బాక, జనవరి 1, మనం న్యూస్ః అధికారం ఉందనే అహంకారంతో దళితులపై దాడులు చేయడం హేయమైన చర్య అని కెవిపిఎస్ మండల కార్యదర్శి కమ్మరి దేవయ్య అన్నారు. సోమవారంనాడు కెవిపిఎస్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద దళితులపై దాడి చేయించిన డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపాక మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన దళితులు అయిన సంపత్ కుమార్, శ్రీనివాస్‌లపై డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అకారణంగా దాడి చేయించారన్నారు. చిట్టి దేవేందర్‌రెడ్డి అనుచరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వరుసగా దళితులపై దాడులు జరుగుతున్నా అధికార పార్టీ నాయకులు నోరు విప్పకపోవడం దుర్మార్గం అన్నారు. ఈ సంఘటనలపై పోలీసులు కూడా చూసిచూడనట్లు వ్యవహరిస్తుండడం బాధాకరమన్నారు. ఇలాంటి చర్యలను ప్రభుత్వం పరోక్షంగా ప్రోత్సహించడం తగదన్నారు. ఇప్పటికైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును పకడ్బంధీగా అమలు చేయాలని, లేని యెడల కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జి. భాస్కర్, జె. విజయ్, బి. మల్లేవం, శ్రీకాంత్, అంజి, రాములు, ప్రశాంత్, జీవయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

నీరుగారుతున్న ఎస్ఎంసీలు

మొదటి పేజీ తరువాయి..........

అలాగే పాఠశాల నిర్వహణ కమిటీలకు నిధులు మంజూరు చేస్తూ ఆయా పాఠశాలల్లో వివిధ రకాల అభివృద్ధి పనులు చేస్తుంటారు. ఇంతవరకు బాగానే ఉన్న ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎస్ఎంసీలు నీరుగారిపోతున్నాయి. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభమై 5 నెలలు గడుస్తున్నా ఇంతవరకూ ఎస్ఎంసీలకు నిధులు మంజూరు కాలేదు.

ప్రతి పాఠశాలకు ఓ కమిటీ

మండలంలోని 25 గ్రామ పంచాయతీలతో పాటు ఐదు మదిర గ్రామాలు ఉన్నాయి. ఇందులో 31 ప్రాథమిక పాఠశాలలు, 12 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 8 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ప్రతి పాఠశాలకు ఒక్కో కమిటీ ఏర్పాటు చేశారు. ప్రాథమిక పాఠశాలకు 9 మంది, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 15 మంది, ఉన్నత పాఠశాలల్లో 21 మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేశారు. అయితే 2017-18 విద్యా సంవత్సరం ప్రారంభమై ఇప్పటికే ఐదు నెలలు గడిచినప్పటికీ ఆయా పాఠశాలల్లో అభివృద్ధి పనులు జరిగిన దాఖలాల్లేవు.

కమిటీల విధులు

ప్రతి నెలా ఎస్ఎంసీ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలి. పాఠశాలల్లోని సమస్యలు ఎప్పటికప్పుడు చర్చించాలి. సౌకర్యాలపై సభ్యులందరూ కలిసి ఓ నిర్ణయం తీసుకొని తీర్మాణం చేయాలి. నిధుల ఖర్చుపై నివేదిక రూపొందించాలి. విద్యార్థులకు యూనిఫారమ్, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అమలు పై పర్యవేక్షించాలి. కమిటీ సభ్యుల్లో అధిక శాతం నిరక్షరాస్యులు ఉండటం, రాజకీయ జోక్యంతో సభ్యులుగా చేరడంవంటి కారణాలతో సమావేశాలు అటకెక్కినట్లు తెలుస్తోంది. అధికారులు స్పందించి సభ్యులకు వారి విధులు, బాధ్యతలను మరోసారి తెలియజేసి పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటునందించాల్సిన అవసరం ఉంది. కమిటీ సభ్యులు తమ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తే బడి బయటి పిల్లలు మరింత పెరిగి పాఠశాలల్లో సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

ఎస్ఎంసీ కమిటీల వివరాలు

ప్రతి తరగతికి ముగ్గురు చొప్పున సభ్యులను ఎన్నుకుంటారు. 1 నుంచి 5వ తరగతి వరకు 15 మంది సభ్యులు ఉంటారు. 6 నుంచి 8వ తరగతి వరకు ఒక్కో తరగతికి ముగ్గురు సభ్యులుంటారు. ఇందులో చైర్మెన్‌తో పాటు కన్వీనర్‌గా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉంటాడు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోంది. ఈ నిధులతో పాఠశాలల అభివృద్ధితో పాటు అవసరమైన వాటిని ఎస్ఎంసీ తీర్మాణం మేరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది.

చాలీ చాలని నిధులు

పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చాలీచాలని నిధులు వెచ్చిస్తోంది. అది కూడా సకాలంలో అందించకపోవడంతో పాఠశాలల్లో అభివృద్ధి కుంటుపడుతోంది. ఒక్కో పాఠశాలకు రూ. 5 వేలు పాఠశాల నిర్వహణ గ్రాంటు కింద నిధులు మంజూరవుతాయి. ఈ నిధులతోనే అభివృద్ధి కమిటీ క రెంటు బిల్లులు, మరుగుదొడ్ల నిర్వహణ, ఇతర పాఠశాల మరమ్మత్తుల వంటివి చేపట్టాల్సి ఉంది. చాలీ చాలని గ్రాంటుతో ఈ పనులు చేయలేకపోతున్నామని కమిటీ చైర్మెన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిధులు పెంచితే బాగుంటుంది

: ఎస్ఎంసీ చైర్మెన్ మహమ్మద్ ఖలీల్, చీలపల్లి



పాఠశాలను అభివృద్ధి చేయాలంటే స్కూల్ గ్రాంటు పెంచితే బాగుంటుంది. ఇచ్చేది రూ. 5 వేల గ్రాంటుతో ఏ పనీ చేయలేకపోతున్నాం. ఎస్ఎంసీ చైర్మెన్‌లు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోతున్నారు. చీలపల్లి పాఠశాలలో గదుల కొరత ఉంది. అలాగే ప్రహారీ గోడ కూలిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తే బాగుంటుంది.

అభివృద్ధికి నోచుకోని పాఠశాల

: ఎస్ఎంసీ చైర్మెన్ సంగమేశ్వర్, చిన్నచెల్మెడ



పాఠశాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలనే ఉద్దేశంతో పాఠశాల నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేశారు. అయితే ఇప్పటి వరకు పాఠశాలకు సంబంధించి ఎలాంటి నిధులు మంజూరు కాలేదు. కేవలం రూ. 5 వేల గ్రాంటు మాత్రమే వస్తుంది. చిన్నచెల్మెడ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకొని పైకప్పు పెచ్చులూడిపోతున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే విద్యార్థులకు ఇబ్బందులు తప్పడంలేదు. ఆరుబయటే చదువులు కొనసాగించాల్సి వస్తుంది. కనీసం గదుల మరమ్మత్తులకైనా నిధులు ఇవ్వాలని కోరుతున్నాం.



శిథిలావస్థకు చేరిన చిన్నచెల్మెడ ప్రాథమిక పాఠశాల భవనం

మెదక్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



చర్చిలో ప్రార్థనలు చేస్తున్న దృశ్యం



సంబరాలలో యువత

మెదక్ , జనవరి 1 , మనం న్యూస్ , నూతన సంవత్సర వేడుకలు యువకులు సంబరాలతో ఘనంగా నిర్వహించుకున్నారు.ఆదివారం అర్ధరాత్రి 2017 సంవత్సరానికి వీడ్కోలు చెప్పి 2018 సంవత్సరాన్ని అహ్వానించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ ప్రార్థనలో భక్తులను ఉద్దేశించి డయాసిస్ బిషప్ సాల్మన్ రాజ్ దైవ సందేశాన్ని అందించారు. అనంతరం చర్చి ఆవరణంలో ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపుకున్నారు.మరి కొన్ని ప్రాంతాలలో టపాసులు పేలుస్తు కేకులను కట్ చేశారు.అలాగే పట్టణంలోని ప్రధాన ఆలయాలైన కోదండ రామాలయం , వెంకటేశ్వర ఆలయం , సాయిబాబా ఆలయాలు ఉదయాన్నే భక్తులతో కిటకిటలాడాయి.ఈ వేడుకలలో మెదక్ పట్టణమే కాకుండా వివిధ జిల్లాల నుండి ప్రజలు అనేకంగా తరలివచ్చారు.యువత డీజే ను ఏర్పాటు చేసుకుని కేరింతలతో నృత్యాలు చేశారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన జీసీసీ మేనేజర్లు

దమ్మపేట జనవరి 1, మనం న్యూస్ : నూతన సంవత్సరం లో భద్రాద్రి కొత్తగూడెం ప్రజానీకం సుఖ శాంతులతో వర్ధిల్లాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు భద్రాచలం డివిజన్ జిసిసి మేనేజర్లు. ఆదివారం తన కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రతి వారికి ఆరోగ్యాన్ని ఇవ్వాలని కోరారు. తెలంగాణా ప్రభుత్వంలో మరిన్ని సంక్షేమ పథకాలతో ముందుకు సాగాలని ప్రతి ఒక్కరూ సంతోషంగా జీవించాలని కోరారు. కలెక్టర్ ను కలిసిన వారిలో దమ్మపేట, ఇల్లందు, మణుగూరు,పాల్వంచ, భద్రాచలం, మేనేజర్లు పానుగంటి సత్యనారాయణ గౌడ్, కూచిపూడి సతీష్ కుమార్ చౌదరి, రామానుజయ్య, బి.బాలాజీ, గుగులోతు శంకర్ నాయక్ లతో పాటుగా డి యం.కుంజా వాణీ ఉన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీరామచంద్రస్వామి వారి నిత్యకళ్యాణం

భద్రాచలం, డిసెంబర్ 1, మనం న్యూస్: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నిత్యకళ్యాణం భద్రాచలం రాముల వారి కోవెలలో బేడా మండపంలో సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవమూర్తులను బేడా మండపానికి మేళతాళాలతో తీసుకువచ్చి కళ్యాణం జరిగిపించారు. నిత్యకళ్యాణంలో భాగంగా సహస్రనామార్చన జరిపించి, క్షేత్రమాహత్యాన్ని భక్తులకు తెలియజేసారు. అనంతరం విశ్వక్సేనారాధన, పుణ్యావహనము జరిపించి ప్రవర పఠించారు. అమ్మవారికి యోక్త్రధారణ, కంఖనధారణ, స్వామివారికి యజ్ఞోపవీతధారణ అత్యంత రమణీయంగా జరపబడింది. కన్యాదానం జరిపించి మహాసంకల్పం, మంగళాష్టకములు పఠించారు. మేళతాళాలతో భక్తులు తన్మయత్వంతో ఓలలాడుచుండగా జీలకర్రబెల్లంపెట్టి మాంగళ్యధారణ క్రతువు అత్యంత వైభవోపేతంగా జరిపించారు. తదనంతరం అక్షతారోహణ, బ్రహ్మబంధం, మంగళహారతి, మహాదాశిర్వచనం జరిపించి కళ్యాణక్రతువు ముగించారు. వరుస సెలవులు కావటంతో ఆపై నూతన సంవత్సరం అవ్వతంతో రామాలయం భక్తులతో కిటకిటలాడింది.

మల్లన్న ఆలయంలో బారులు తీరిన భక్తులు

- 30 వేలకుపైగా స్వామిని దర్శించుకున్న భక్తులు
- ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు భక్తుల రద్దీ



కొమురవెళ్లి మల్లికార్జున స్వామి


మల్లన్నను దర్శించుకుంటున్న భక్తులు

కొమురవెళ్లి, జనవరి 1, మనం న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెళ్లి శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సోమవారం రోజున ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా స్వామి వారిని దర్శించుకునేందుకు వేల సంఖ్యలో భక్తులు పాల్గొని మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. నూతన సంవత్సరంలో అడుగుపెట్టిన అందరికి శుభం కలగాలని స్వామివారిని వేడుకున్నారు. ఎన్నో జ్ఞాపకాలు, మరెన్నో ఆనందాలు, మర్చిపోని అనుభూతులు కలిగించిన 2017 సంవత్సరానికి బైబై చెప్పూ ప్రజలు కొత్త సంవత్సరంలో అడుగుపెట్టి మల్లన్నను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఆలయ అధికారులు, సిబ్బంది, అర్చకులు, ఒగ్గు పూజారులు భక్తులకు సేవలందించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయవర్గాలు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి ఈఓ ఎం రామకృష్ణారావు, పర్యవేక్షకులు రావుల సుదర్శన్‌గౌడ్, నీల శేఖర్, సిబ్బంది బత్తిని పోచయ్యగౌడ్, సార్ల విజయ్‌కుమార్, మ్యాకల పోచయ్య, వెంకటచారి, కొత్త శ్రీనివాస్, సార్ల కనకయ్య పాల్గొన్నారు.



గోవిందా... గోవిందా... వెంకన్న కరుణించేనా





సంగారెడ్డి, జనవరి 1, మనం న్యూస్: వెంకన్న కరుణించన్నా..... జై శ్రీమన్నారాయణ...అంటు భక్తులు శ్రీ వైకుంఠపుర విరాట్ శ్రీ వేంకటేశ్వర్వ స్వామికి విన్నపాలు వినిపించారు. సోమవారం జనవరి మొదటి రోజు కావడంతో సంగారెడ్డి వైకుంఠపుర శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాలనికి ఉదయం 5 గంటల నుండి సాయంత్రం వరకు జనం తండోపతండాలుగా వచ్చి స్వామిని దర్శించుకున్నారు. కలియుగ దైవం, భక్తవత్సలుడైన స్వామి వారిని దర్శించుకొని తమ విన్నపాలు విన్నవించుకున్నారు. చాలా మంది భక్తులు ఆంగ్ల క్యాలేండర్ మొదటి రోజు కావడంతో ఈ సంవత్సరం అంత ఆనందోత్సాహంతో ముందుకు సాగాలని, తమ కోరికలు తీరాలని కోరుకుంటు స్వామి వారి అర్చనలు చేయించుకొని, తీర్థప్రసాదాలు తీసుకొంటే ఈ సంవత్సరం అంత మంచిగా గడిచిపోతుందని భక్తుల ప్రగాఢ విశ్వసము. అందుకే చాలా మంది భక్తులు నేడు అర్చనలు చేయించుకొని తరించారు. సంగారెడ్డి ప్రజలే కాకుండ, చుట్టు ప్రక్కల మండలాలు, గ్రామాల ప్రజలు, ఇతర రాష్ట్రాల, ప్రాంతాల ప్రజలు కూడా వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. జనం ఎంత పెరిగినా ఆలయ కమిటి వారు భక్తులు ఎలాంటి అసౌకర్యం కలుగా కుండా అందరికి నిధానంగా స్వామివారిని దర్శించుకొనేందుకు అవకాశాలు కల్పించారు. భక్తులు వేల సంఖ్యలో రావడంతో ముక్కోటి ఏకాదశికి ఏర్పాటు చేసిన క్యా బారికేడ్ల గుండా భక్తులకు అనుమతించి స్వామివారిని దర్శించుకునేలా చర్యలు తీసుకొన్నారు. ఉదయం నుండే భక్తుల రద్దిని గమనించిన ఆలయ కమిటి సభ్యులు భక్తులకు తగిన ఏర్పాట్లను గావించి నిధానంగా స్వామిని దర్శించుకునేవిధంగా ఏర్పాటు చేయడం విశేషం. వేంకటేశ్వర స్వామితో పాటు శ్రీ మహలక్ష్మి, గోధామాత అమ్మవార్లు, సుదర్శన చక్రాల్‌వార్, హయగ్రీవ లక్ష్మి దేవతలను దర్శించుకొనే ఏర్పాట్లు కమిటి సభ్యులు చేశారు. అనంతరం ఆలయం ముందు భాగంలో గల వీరంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. ఆలయం ప్రక్కనే గల శివాలయంలోని సాంబశివున్ని దర్శించుకొని, ప్రక్కన ఉన్న గోశాలలోని గోమాతలను దర్శించుకోవడం ఈ ఆలయం ప్రత్యేకత. సోమవారం పాఠశాలలకు, కార్యాలయాలకు ప్రభుత్వం సెలవు





ప్రకటించడంతో పెద్దలతో పాటు వచ్చిన పిల్లలు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రంగులరాట్నం, తరువాత గుఱ్ఱలపై స్వారి, కార్లపై, సైకిల్ మోటర్లపై తిరిగి తమ సంతోషాన్ని వెల్లబుచ్చారు. అలాగే చిన్నారులకు జారుడు బండ కూడా ఏర్పాటు చేసి భక్తుల మన్ననలను కమిటి సభ్యులు చూరగోన్నారు. గోవింద...గోవింద...అంటు దేవున్ని వేడుకున్నారు.



-సంగారెడ్డి పలు ఆలయాల్లో భక్తుల రద్దీ: సంగారెడ్డిలోని ప్రశాంత్ నగర్ కాలనిలోగల శ్రీ షిర్డిసాయిబాబా మందిరం, బాలజీ నగర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, పోతిరెడ్డి పల్లి హౌసింగ్ బోర్డు కాలనిలోని భక్త హనుమాన్ ఆలయం, పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల శ్రీ సీతాసమేత కొందండా రామలయం కొత్త బస్టాండ్ వద్దగల వీరభద్రనగర్‌లోని శ్రీ వీరభద్రస్వామి ఆలయాలలో భక్తులు పెద్ద ఎత్తున చేరి దేవతలను దర్శించుకొని తమ విన్నపాలు విన్నవించుకొని ఈ సంవత్సరం అంత మంచిగా గడవాలని కోరుకున్నారు. మొత్తం మీదట సంగారెడ్డిలోని ఆలయాలన్ని సోమవారం భక్తులతో క్రిక్కిరిసి పోయింది. జనవరి మొదటిరోజు కావడంతో ఆలయ పూజారులు కూడా భక్తులు పెరగడంతో విసుగుచందకుండా అర్చనలు, తీర్థప్రసాదాలు వితరణ గావించడం విశేషం.

బడుగు, బలహీన వర్గాల ఆశాకిరణం ముత్యంరెడ్డి

– ఘనంగా ముత్యంరెడ్డి జన్మదిన వేడుక – జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్



దుబ్బాక, జనవరి 1, మనం న్యూస్ః బడుగు, బలహీన వర్గాల ఆశాకిరణం, మట్టిలో మాణిక్యం మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి అని, ఆయన నిండు నూరేళ్ళు సంతోషంగా జీవించి ఆయన సేవలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ అన్నారు. సోమవారంనాడు మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నడుమ కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం కేవలం ముత్యంరెడ్డి హయాంలోనే అభివృద్ధి చెందిందని, అలాంటి నాయకుడు దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు దొరకడం అదృష్టం అన్నారు. ప్రజా నాయకుడు, రైతు బాంధవుడు అయిన ముత్యంరెడ్డి నిండు నూరేళ్ళు సంతోషంగా జీవించి ప్రజలకు ఆయన సేవలు అందుబాటులో



ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఊశయ్యగారి రాజిరెడ్డి, శ్రీరాం నరేందర్, సాడు స్వామి, దరువు సురేష్, నాగరాజు, కొంగరి రవి, ఎండి. ఫారుఖ్, కొదారి శ్రీకాంత్, అనంతుల రాజు, గోపి నరేష్ తదితరులు ఉన్నారు.

రూ.24లక్షల రికార్డు స్థాయిలో ఖేడ్‌లో మద్యం అమ్మకాలు

• గతేడాది రూ.18లక్షలు • రోజురోజుకు పెరుగుతున్న ఖేడ్‌లో మద్యం అమ్మకాలు

నారాయణఖేడ్, జనవరి1, మనం న్యూస్ః

ఖేడ్ నియోజకవర్గంలో రోజురోజుకు మద్యం ప్రియుల సంఖ్య పెరుగుతుంది. గతేడాది 2017 నూతన సంవత్సరం సందర్భంగా రూ.18లక్షల మద్యం అమ్మకం జరిగితే 2018 నూతన సంవత్సరం సందర్భంగా రూ.24లక్షల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. నియోజకవర్గంలోని ఖేడ్ మండలంలో 4 మద్యం దుకాణాలకు గాను రూ.12లక్షలు, కల్హేర్, కంగ్టి మండలాలకు గాను రూ.4లక్షలు, కంగ్టి మండలంలో రూ.4.50లక్షలు, మనూరు, నూతనంగా ఏర్పడిన నాగల్‌గిద్దా మండలాలలో గాను రూ.3.50లక్షలు మద్యం అమ్మకాలు జరిగినట్లు తెలిపారు. మద్యం అమ్మకాల ద్వారా రాష్ట్ర ఆదాయం పెరగడమే కాకుండా మద్యం సేవించే వారి అనారోగ్యాలు కూడా పాడవుతాయని, మద్యం సీసాలపై రాసి ఉన్న, అనారోగ్యమని తెలిసి కూడా రోజురోజుకు మద్యం ప్రియుల సంఖ్య పెరిగి పోతుంది. నూతన సంవత్సరం అనగానే మద్యం, మాంసం తినే పండగ మారిపోయింది. తెలుగు వారికి ఉగాది కొత్త సంవత్సరమని పండితులు చెబుతున్న ఫ్యాషన్ పేరుతో తెల్లోడు మిగిల్చిన సాంప్రదాయాలను దేశంలోని ప్రజలు పాటిస్తున్నారు. నూతన ఏడాది అంటేనే ఎంజాయికి మరోపేరుగా భావిస్తున్న యువత మద్యం అలవాట్లు లేని వారు సైతం ఒక్కరోజే కదా అని మద్యానికి బానిసలు అవుతున్నారు. మద్యం అమ్మకాలు విపరీతంగా పెరగడంతో ఇదే అదునుగా భావించిన మద్యం దుకాణాల యజమానులు విచ్చలవిడిగా ధరలను పెంచి ప్రజలను దోచుకుంటున్నారు. నిబంధనలను పాటించకుండా, బిల్లులు ఇవ్వకుండా అదనపు ధరలకు మద్యం అమ్ముతున్నారని ప్రజా సంఘాలు ఎక్సైజ్ అ.



బైపాస్‌రోడ్డులో గల మద్యం దుకాణం

దికారులకు విన్నవించిన అంటి అంటనట్లు అధికారులు వ్యవహరిస్తున్న తీరు అనుమానం వైపు దారి తీస్తుంది. ఏదీ ఏమైన గతేడాదితో పోల్చుకుంటే 2018 సంవత్సరం మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన అధిక రాబడి దుకాణాల యజమానులకు మాత్రం మద్యం సేవించకుండానే మత్తు కలిగినట్లు ఉంటుందని ప్రజలు మాట్లాడుకుంటున్నారు.

ఘనంగా చెరుకు ముత్యంరెడ్డి జన్మదిన వేడుకలు

తొగుట, జనవరి 1, మనం న్యూస్ః మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి 73వ జన్మదిన వేడుకలను తొగుటలో సోమవారం సీంఆర్‌యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేకు కట్ చేశారు. ఈసందర్భంగా ముత్యంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మొదటగా విద్య, వైద్యం, ఉపాధిపై దృష్టి సారించి ముందుకు తీసుకెళ్ళాలని, పట్టణాలకు వలసవెళ్లిన రైతులను పట్టణాల నుండి పల్లెలకు వచ్చేలా చర్యలు తీసుకొని వారికి ఉపాధిని చూపించాలని, ప్రతి మండలానికి ఒక డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు లభించే విధంగా తోడ్పాటును అందించాలని, పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను వంఎటనే లబ్ధిదారులకు చెల్లించాలని, దళితులకు 3 ఎకరాల భూమిని ఇవ్వాలని, మహిళలకు పావలా వడ్డీకే రుణాలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గీతం హైదరాబాద్కు బెస్ట్ చాప్టర్ అవార్డు

• త్వరలో బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు • అఖిల బారత సదస్సులో అవార్డు ప్రధానం • సంతోషం వ్యక్తం చేసిన విసి



అవార్డును ప్రదర్శిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

పటాన్ చెరు న్యూస్ (01 మనం న్యూస్)03 ః పటాన్ చెరు పరిధిలో ఉన్న గీతం విశ్వ విద్యాలయానికి బెస్ట్ చాప్టర్ అవార్డు లభించింది. హైదరాబాద్లోని చాప్టర్లు అన్నింటిలోనూ ఇంజనీర్స్ వితవుట్ బార్డర్స్ను అత్యుత్తమమైనదిగా గుర్తిస్తూ బెస్ట్ చాప్టర్ అవార్డును అందించింది. ఇటీవల హైదరాబాద్లో జరిగిన మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గీతం యూనివర్శిటీ వీసీ ప్రొఫెసర్ శివప్రసాద్ మాట్లాడుతూ గీతం యూనివర్శిటీకి బెస్ట్ చాప్టర్ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా త్వరలో చేపట్టబోయే బయోగ్యాస్ ప్లాంట్ను రెండో అత్యుత్తమ ప్లాంట్గా గుర్తిస్తూ, 15వేల రూపాయల నగదు పురస్కారం అందించినట్లు తెలిపారు. ఈడబ్ల్యూబి ఇండియా బాధ్యులు డాక్టర్ భరత్ మహరాజ్, డాక్టర్ అశోక్ అగర్వాల్లు ఈ అవార్డులను అందించారని స్పష్టం చేశారు. అవార్డులు వచ్చేందుకు కృషి చేసిన అధ్యాపకులు, విద్యార్థులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెసిడెంట్ డైరక్టర్ వర్మ, బీహెచ్బీఎస్ డీన్ ప్రొఫెసర్ వై. లక్ష్మణ్ కుమార్, ప్రొఫెసర్ సంజయ్, ప్రొఫెసర్ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

6, 7 తేదీల్లో ఎంఆర్‌పిఎస్ శిక్షణ తరగతులు

సిద్దిపేట, జనవరి 1, మనం న్యూస్ ప్రతినిధిః మాదిగ, మాదిగ ఉపకులాల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలను ఎండగడుతూ మాదిగ, ఉప కులాలను రాజకీయంగా చైతన్యపరిచేందుకు ఈనెల 6, 7 తేదీల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుర్రాల శ్రీనివాస్, రాష్ర కార్యదర్శి డప్పు శివ రాజ్, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్‌లు తెలిపారు. నల్గొండ జిల్లా నాగార్జున సాగర్‌లో శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని, ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలంతా 5వ తేది సాయంత్రంలోపే నాగార్జున్ సాగర్‌కు రావాలన్నారు.

45 లక్షలతో సిసి రోడ్డు శంకుస్థాపన

-ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చేతుల మీదుగా



కల్హేర్, జనవరి 1, మనం న్యూస్ః మండల కేంద్రమైన కల్హేర్ పరిధిలోని బిబిపేట గ్రామపంచాయతీ పరిధిలోని జాముననా తాండలో సోమవారం రోజు నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం. భూపాల్ రెడ్డి ఎస్టీ–ఎస్‌టిడిఎఫ్ 45 లక్షలతో నిధులతో బిటి రోడ్డును శంఖుస్థాపన చేశారు. ఆయన సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్టీలకు అన్ని రకాల సౌకర్యాలను కల్పింస్తు రుణాలను విద్యార్థులకు విదేశీ చదువుల కోరకు 20 లక్షల నుంచి 30 లక్షలకు పెంచడం, నిరుద్యోగులకు కంప్యూటర్ శిక్షణ, మోటర్ వైడింగ్ శిక్షణ సిమెంట్, ఇటుకలను ఇవ్వడం, వ్యవసాయాధారులకు 24 గంటల విద్యుత్ అందించం సబ్సిడిపై వ్యవసాయేతర రుణాలు అందించడం వంటి సౌకర్యాలు ప్రభుత్వాలు కల్పింస్తుంది. ఇలాంటి సౌకర్యాలను అందిపుచ్చుకోవాలి ఆయన సూచించారు. ప్రభుత్వ కల్పింస్తున్న రాయితీతో ప్రతి ఒక్కరు తమ భాద్యతగా గుర్తించి మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాంసింగ్, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు కిష్టరెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు స్వప్నగుండుమోహన్, తదితరులు పాల్గొన్నారు.

10టివి న్యూ ఈయర్ క్యాలెండర్ ఆవిష్కరించిన జడ్పీటిసి

ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు



పటాన్ చెరు న్యూస్ (01 మనం న్యూస్)01 ః పటాన్ చెరు పరిధిలోని ఇస్నాపూర్ గ్రామంలో 10టివి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జడ్పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్ ఈ క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 10టివి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నూతన సంవత్సర క్యాలెండర్ను రూపొందిస్తున్నారని తెలిపారు. 2018 సంవత్సర క్యాలెండర్ను తాను ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుమార్, కొండల్ రెడ్డి, షకీల్, దస్తగిరి, లక్ష్మణ్, అభి తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలసిన శ్రీధరాచారి


సీఎంను కలసిన శ్రీధరాచారి

పటాన్ చెరు న్యూస్ (01 మనం న్యూస్)07 : పటాన్చెరుకు చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీధరాచారి ముఖ్యమంత్రి కేసీఆర్ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందించి, స్వీట్లు తినిపించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధరా చారి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడి, ప్రత్యేక తెలంగాణా సాధించిన తరువాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న జన నేత సీఎం కేసీఆర్ అని తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో ఆయన ప్రజలకు మరింత సేవచేయాలని, మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని ఆకాక్షించారు. 2019 ఎన్నికల్లో తెలంగాణాలో టిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని, గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలను కేసీఆర్ అందిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘన కేసీఆర్కే దక్కుతుందని తెలిపారు.

పరస్పర దాడులు చేసుకున్న వారిపై కేసులు నమోదు

–ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

–చిన్నకోడూరు ఎస్సై అశోక్

చిన్నకోడూరు, జనవరి 1, మనం న్యూస్ః నూతన సంవత్సర వేడుకల్లో గొడవలకు పాల్పడి పరస్పరం దాడులు చేసుకున్న వారిపై చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం రామంచ గ్రామానికి చెందిన హరిపురి విక్రమాదిత్యను స్థానిక సర్పంచ్ భర్త చింతల దత్తు ఐకేపి సెంటర్కు రమ్మని పిలిచి నీ వల్ల మైసమ్మ చెరువువద్ద కట్టే స్మశాన వాటిక ఆగిపోయిందని బూతు మాటలు తిడుతూ, కొడుతూ ఉండగా విక్రమాదిత్య తండ్రి వెంకటేశ్వర్లు అక్కడకు వచ్చి అడ్డుపడడంతో దత్తుతోపాటు అతని తమ్ముడు శివకుమార్ కత్తితో దాడి చేయడంతో విక్రమాదిత్య వేలుకు గాయాలయ్యాయి. అంతటితో ఆగక దత్తు వెంకటేశ్వర్లను కర్రతో కొట్టడంతో కుడికాలుకు గాయమైంది. దీనిపై ఎస్సైకి ఫిర్యాదు చేయగా దత్తు, శివకుమార్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. రామంచ గ్రామానికి చెందిన ఎడ్ల మధుసూదన్రెడ్డి సర్పంచ్ భర్త దత్తును మాట్లాడాలని చెప్పి గ్రామచావిడి వద్దకు పిలిచి స్మశాన వాటికను మైసమ్మ చెరువు శికం భూమిలో కట్టకూడదని చెప్పి వెళ్ళిపోయాడు. తిరిగి రాత్రి 8 గంటలకు ఎడ్ల యాదవరెడ్డి ఇంటి వద్ద పార్టీకి ర మ్మని ఇదే గ్రామానికి చెందిన బొమ్మల గోపాల్రెడ్డి పిలువగా దత్తు అక్కడికి వెళ్ళాడు. అక్కడ ఉన్న ఎడ్ల మధుసూదన్రెడ్డి, విక్రమాదిత్యలు నీకు రాజకీయం ఎక్కువైందని, గొడవపడుతుండగా హరిపురి అచ్యుత్ దత్తు తలపై కొట్టడంతో తలకు గాయమైంది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసారు.కిరాణషాపుకు వెళ్ళి ఉద్దెర అడుగగా డబ్బులు ఇస్తేనే సామాగ్రి ఇస్తానని చెప్పడంతో ఎర్రయ్యగారి ప్రశాంత్ను గాయపర్చారు. చంద్లాపూర్ గ్రామానికి చెందిన కాసర్ల లింగారెడ్డి ఎర్రోజు చిరంజీవి, ప్రసాద్లు వెళ్ళి డబ్బులు లేవు తర్వాత ఇస్తాము సామాగ్రి ఇవ్వమని అడుగగా బూతు మాటలు తిడుతూ లింగారెడ్డి భార్య పద్మ, కొడుకు రాజిరెడ్డిని ఇష్టారీతిన తిడుతూ అక్కడి నుండి వెళ్ళిపోయారు. అనంతరం 12 మందితో వచ్చి తలుపులు పగులగొట్టి ఇంట్లోకి చొరబడి వస్తువులను చిందరవందర చేసి చంపుతామని బెదిరించి కట్టెలతో , ఇనుప రాడ్లతో దుకాణదారుని కుటుంబ సభ్యులను కొట్టారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 14 మందిపై కేసులు నమోదు చేశారు.జక్కాపూర్ గ్రామానికి చెందిన ప్రశాంత్ తమ్ముడు ప్రణయ్ని ఇదే గ్రామానికి చెందిన ప్రేమ్, సాగర్లు కొడుతున్నారని తెలుసుకొని బతుకమ్మ కుంటకు వెళ్ళి అడ్డుకునే ప్రయత్నం చేయగా నువ్వు ఎవరివి? అంటూ ప్రేమ్ తలపై కొట్టడంతో గాయాలపాలయ్యాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రశాంత్పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

• ప్రార్థన మందిరాల సందర్శన • ఎమ్మెల్యేకు క్రైస్తవుల శుభాకాంక్షలు • ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే


చిన్నారులతో కలసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

అమీన్పూర్ న్యూస్ (01 మనం న్యూస్)06 : నూతన సంవత్సరం 2018 సందర్భంగా వివిధ చర్చిలలో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. అమీన్పూర్తో పాటు ఉసెకెబావి, బీరంగూడ తదితర ప్రాంతాలలోని చర్చిలను ఆయన సందర్శి ంచారు. ఈ సందర్భంగా కేకులను కట్ చేసి, శుభాకాంక్షలను తెలిపారు. ఆయా ప్రార్థన మందిరాల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. క్రైస్తవ సోదరులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలతో, ఘన సన్మానం చేశారు. అనంతరం స్థానికులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని, ఆయా చర్చిలలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అమీన్పూర్ ప్రాంతంలో పర్యటించారు. వివిధ చర్చిల కార్యక్రమాల అనంతరం ప్రజల కోరిక మేరకు గ్రామ పరిధిలోని వివిధ కాలనీలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యేకు పూల మాలలు వేసి ఘనంగా స్వాగతించారు. శాలువను కప్పి సన్మానించడంతో పాటు, నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీశైలం యాదవ్, ఎంపిటీసిలు కోల్లూరి మల్లేషం, బాల్ రాజ్, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ బూరుగడ్డ పుష్పనాగేష్, డైరెక్టర్ నర్సింహ్మా గౌడ్, శ్రీ భ్రమరాంభిక దేవాలయ ఆలయ కమిటీ ఛైర్మన్ ఏనుగు నర్సింహ్మా రెడ్డి, డైరెక్టర్ వడ్ల కాలప్ప,పాండురంగారెడ్డి, యునూస్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

దేవాలయ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

• గణనాథునికి ప్రత్యేక పూజలు

•అయ్యప్ప పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

పటాన్ చెరు న్యూస్ (01 మనం న్యూస్)05 : నూతన సంవత్సరంను పురస్కరించుకకొని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరు మండలం రుద్రారం పరిధిలోని గణేషుని దేవాలయంలో పూజలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన గణనాధుడుకి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణేష్ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏంపిపి శ్రీశైలం యాదవ్, గణేష్ దేవాలయ కమిటీ ఛైర్మెన్ రమేష్, ఎంపిటీసిలు రామిరెడ్డి, అంతిరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకన్న, పాండు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గణేష్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏంపిపి శ్రీశైలం యాదవ్, గణేష్ దేవాలయ కమిటీ ఛైర్మెన్ రమేష్, ఎంపిటీసిలు రామిరెడ్డి, అంతిరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకన్న, పాండు తదితరులు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యేకు నూతర సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పోలీసు అధికారులు

పటాన్ చెరు న్యూస్ (01 మనం న్యూస్)04 :పటాన్చెరు :

2018 నూతన సంవత్సరం సందర్భంగా పోలీసు అధికారులు సోమవారం నాడు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి శుభా కాంక్షలు తెలిపారు. పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డీఎస్పీ సీతా రం ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని సీఐలు, యస్ఐలు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు సిఐ ప్రభాకర్ , అమీన్పూర్ సిఐ రామిరెడ్డి, జిన్నారం సిఐ శ్యామల వెంకటేష్, బిడియల్ సిఐ వేణుగోపాల్, బోల్లరాం సిఐ సతీష్, యస్ఐలు ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ తొంట అంజయ్యకు న్యూఇయర్ విషెస్



రామచంద్రాపురం న్యూస్ (01 మనం న్యూస్)02 : నూతన సంవత్సరం సందర్భంగా 112 డివిజన్ కార్పొరేటర్ తొంట అంజయ్యకు ఎంటమాలజీ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చాలు అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ తొంట అంజయ్య మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగు నింపాలని ఆకాక్షించారు. ప్రతి ఒక్కరూ ఆయిరారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఈ ఏడాది గడపాలన్నారు. డివిజన్ ప్రజలందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంటమాజీ సిబ్బంది పాల్గొన్నారు.


దినఫలం (జనవరి 2)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)




ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)



ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)




కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)




కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)



కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)



కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)



కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)



కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)



కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2)



కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)



కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)



కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

నూటఅరవయే చేయడంలేదు...ఆరువందలేం చేస్తావు

- నత్తనడకన డబుల్ బెడ్రూం పనులు...నాణ్యత లోపంపై ఆగ్రహం
- గుత్తేదారు పనితీరుపై ఎమ్మెల్యే సతీశ్ అసహనం!?



కాంట్రాక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్, జనవరి 1, మనం న్యూస్ః రామారావు...నీవు చేస్తున్న పనులపై నీ వ్యవహార శైలిపై సర్వత్రా నెగెటివ్‌గా ఉంది..హుస్నాబాద్ పట్టణంలో మంజూరిపై వచ్చిన 600వందల డబుల్ బెడ్రూం గదులకు గాను మొదలుపెట్టిన 160 రెండుపడుకల గదుల నిర్మాణమే కావడం లేదు. మిగితావి ఎప్పుడవుతాయి అని డబుల్‌బెడ్రూం నిర్మాణపు ప్రాజెక్టు ఇంచార్జిగా పని చేస్తున్న రామారావుపై ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అసహనం వ్యక్తం చేశారు.అన్ని పార్టీల నాయకులు వచ్చి పనులను వంకపెట్టే స్థితి రాకూడదని మందలించారు.సోమవారం రోజున ఎమ్మెల్యే నాయకులతో కల్సి రెండుపడకల గదుల నిర్మాణపు పనులను పరిశీలించారు.నాణ్యత పాటించాలని సూచించారు. నాణ్యతతో పాటు త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఇదిలా ఉండగా ఈ డబుల్ బెడ్రూం పనులను చేసేందుకు ఇన్‌ఫ్రా కంపెని కాంట్రాక్టు దక్కించుకొని సుమారు రెండు మాసాల దాక పనులు చేయలేదు?.ఈ నేపద్యంలో ఆ తదుపరి రెండు మాసాల్లో పనులు మొదలు పెట్టి గ్రౌండు లెవల్ వరకు పని చేయగా వచ్చే మే-జూన్ మాసం వరకు పూర్తి చేస్తామని రామారావు వివరించారు.ప్రస్తుతం నత్తనడకన నడుస్తున్న 160 డబుల్ బెడ్రూం (జీ ప్లస్‌టు)నిర్మాణాలను 7 బ్లాకులకు గాను ఒక్కో బ్లాకులో 24 చొప్పున పూర్తి చేయనుండగా ఇంకా గ్రౌండు లెవల్‌లోనే ఉంటే పూర్తి చేసేదెప్పుడని ఎమ్మెల్యే ప్రశ్నించారు. నాణ్యత పాటించి అనతి కాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో నగరపంచాయితీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య,జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు రాయిరెడ్డి రాజారెడ్డి,ఎంపీపీ భూక్యా మంగ, ఏఎంసీ చైర్మన్ లింగాల సాయన్న,పార్టీ మండల పట్టణ అధ్యక్షులు వంగ వెంకటరామిరెడ్డి,ఎంపీ వాహెబ్,పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఎడబోయిన తిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు,తెరాస యువజన నాయకులు ధీకొండ ప్రవీణ్,అఫ్రోజ్,రమేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ నియోజకవర్గం...‘ఎడ్యుకేషన్ హబ్’



హుస్నాబాద్, జనవరి 1, మనం న్యూస్ః అనేక కాలంగా వెనుకబాటుకు గురైన హుస్నాబాద్‌ను పట్టించుకున్న నాథుడే లేని క్రమంలో నియోజకవర్గం నలుమూలలా అభివృద్ధి జాడలు కన్పిస్తున్నాయంటే తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే అని చెప్పక తప్పదని హుస్నాబాద్ శాసన సభ్యుడు వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు.‘హుస్నాబాద్ నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్’అని సంభోదించారు.సోమవారం రోజున మైనార్టి ఇంగ్లీష్‌మీడియం రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సతీశ్‌బాబు మాట్లాడారు.కేజీ టు పీజీ వరకు అందించే విద్యలో భాగంగా ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఒక్కో విద్యార్థికి ఏడాదికి రూ.లక్ష వెచ్చిస్తోందని తెలిపారు.భోజన సౌకర్యంతో పాటు అన్ని విధాల వెసులుబాటు కల్పిస్తోందన్నారు.నియోజకవర్గంలోని హుస్నాబాద్,కోహెడ,భీమదేవరపల్లి,సైదాపూర్,చిగురుమామిడి,ఎల్కతుర్తి మండలాల్లో దాదాపు గురుకులాలు,పాఠశాలల్లో విద్యావ్యవస్థ బాగానే ఉందని రానున్న రోజుల్లో వివిధ గురుకులాల్లో ఖాళీగ ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు.


–హుస్నాబాద్‌కు ఐఐటీ కళాశాల...

ఏ రాష్ట్రంలోనైనా రెండు లేదా మూడు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి (ఐఐటీ)కళాశాలలుంటాయి గానీ తెలంగాణలో కేవలం ఇక్క బాసరలోనే సదరు కళాశాల ఉన్నది.ఈ నేపద్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాసరతో పాటు మరో ఐఐటీ కళాశాల నెలకొల్పేందుకు ప్రతిపాదిస్తున్న నేపద్యంలో హుస్నాబాద్ డివిజన్ కేంద్రానికి తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ప్రయత్నం చేస్తున్నారు.ఈ ఐఐటీ కళాశాల ఇక్కడికి మంజూరి తీసుకువస్తే ఈ ప్రాంతంలోని విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లే అవకాశముండదని ఎమ్మెల్యే భావిస్తున్నారు.ఈ ప్రయత్నంతో హుస్నాబాద్ ఇకమీదట పూర్తిగా ‘ఎడ్యుకేషన్ హబ్ ’గా మారనున్నది.

–రెండు వసతి గృహాల్లో న్యూఇయర్ వేడుకలు

హుస్నాబాద్ పట్టణంలోని బీసీ,మైనార్టీ గురుకుల విద్యాలయాల్లో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ నూతన సంవత్సర వేడుకలను విద్యార్థులతో జరుపుకున్నారు. కేకు కోసి ఆనందోత్సాహంతో విద్యార్థులు కేరింతలు పెట్టారు.మైనార్టీ పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు.ఇక్కడ మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించారు.అనంతరం విద్యార్థులతో కల్సి ఉపాధ్యాయులు ఎలా భోదిస్తున్నారని,భోజన వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెల్సుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను మైనార్టీ హాస్టల్ ప్రిన్సిపల్ దామోదర్‌రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నగరపంచాయితీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య,జడ్పీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి,సైదాపూర్ జడ్పీటీసీ బిల్లా వెంకటరెడ్డి, ఎంపీపీ భూక్య మంగ,కిమ్స్ కళాశాల బాధ్యుడు దేవేందర్‌రావు,ఏఎంసీ చైర్మన్ లింగాల సాయన్న, వడ్డెరసంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షురాలు దుండుగుల రాజ్యలక్ష్మి-సంపత్,మండల పట్టణ తెరాస అధ్యక్షులు వంగ వెంకట్రామిరెడ్డి,అన్వర్,సీనియర్ నాయకుడు మాజీ అధ్యక్షుడు ఎడబోయిన తిరుపతిరెడ్డి,కౌన్సిలర్లు దండి లక్ష్మి,సారయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు,తెరాస యువజన విభాగం నాయకులు రమేశ్‌నాయక్,అఫ్రోజ్,ధీకొండ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

న్యూ... ఇయర్ జోష్.....



కొండపాక, జనవరి 1, మనం న్యూస్ః 2017 సంవత్సరం ముగిసి 2018లో అడుగిడిన సందర్భంగా మండల వ్యాప్తంగా యువతీ యువకులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలు జరుపుకున్నారు. ఉదయం నుండే యువతీ యువకులతోపాటు పెద్దలందరూ వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువతులు ఇండ్ల ముందర 2018కి స్వాగతం పలుకుతూ రంగవల్లులను వేశారు. ఏదిఏమైనప్పటికీ గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ నూతన సంవత్సర వేడుకలు ఉత్సవాలు తగ్గినట్లు కనిపిస్తున్నాయి. ప్రాథమిక మాధ్యమాల ద్వారా తెలుగు వారికి అసలైన నూతన సంవత్సరం ఉగాది అని, ఆంగ్లేయులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం జరుపుకోవడం ఏమిటని ప్రచారాలు జోరుగా సాగాయి. అందుకు అనుగుణంగానేమోకానీ, గత సంవత్సరంతో పోల్చి చూస్తే ఈ సంవత్సరం వేడుకల్లో కొంతమేర తగ్గినట్లు కనిపించింది.

–రాయపోల్‌లో....

2018 నూతన సంవత్సర వేడుకల్లో దళిత యువజన నాయకులు ఏఎంసి చైర్మన్ రణం జ్యోతి శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో న్యూ ఇయర్ కేకు కట్ చేసారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ ఉమ్మడి మండల అధ్యక్షులు రణం శ్రీనివాస్ మాట్లాడుతూ దళితులకు ఎల్లప్పుడూతాను అందుబాటులో ఉంటానని తెలిపారు. దళితులకు కావాల్సిన సంక్షేమ పథకాలు ఎల్లప్పుడూ అందేవిధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు బండారు రాజు, యాదగిరి, శ్రీనివాస్, స్వామి, కృష్ణ, దళిత నాయకులు పాల్గొన్నారు.

–దౌల్తాబాద్‌లో....

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దౌల్తాబాద్ మండల పరిధిలోని మాచినపల్లి సీతారాంపల్లి సమీపంలోని హనుమాన్ దేవాలయంలో భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తమ ముడుపులను స్వామి వారికి సమర్పించారు. ఈసందర్బంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు గిరిధర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఆలయ నిర్వహణ అభివృద్ధి చేస్తూ నేడు ఎంతో మంది గురు స్వాములను ఇక్కడకు రప్పించి వంద గోవులతో కూడిన గోశాలను నిర్వహిస్తూ ప్రతి భక్తుని మన్ననలు పొందుతున్నామని తెలిపారు. మండలం నుండే కాకుండా జిల్లా వ్యాప్తంగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని తెలిపారు.

–బెజ్జంకిలో.....

బెజ్జంకి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి ఆలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం నుండి భారీ ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

–మిరుదొడ్డిలో....

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మిరుదొడ్డి మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని యువతీ యువకులు, పెద్దలు భారీ ఎత్తున సోమవారం ఉదయాన్నే మండల పరిధిలోని బండమల్లన్న ఆలయంతోపాటు మండల పరిధిలోని ఆయా ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్థరాత్రి వరకు హడావిడి చేసిన యువత ఉదయాన్నే సాంప్రదాయబద్ధంగా తయారై ఆలయాలబాటపట్టారు.

18 వ అయ్యప్ప పడి పూజ



పూజలు చేస్తున్న దృశ్యం



సన్మానం చేస్తున్న దృశ్యం

రామాయంపేట , జనవరి 1 , మనం న్యూస్ : సోమవారం నాడు రామాయంపేటలో డిబిఆర్ శంకరయ్య గురుస్వామి 18 వ పడి పూజ అ య్యప్ప ఆలయంలో ఘనంగా జరిగింది.ఈ మహా పడి పూజకు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి అయ్యప్ప స్వాములు భారి సంఖ్యలో హాజ రయ్యారు. మహా పడి పూజలో డిబిఆర్ శంకరయ్య స్వామికి శాలువా , మెమోంటోతో సన్మానం చేశారు.పూజకు భక్తులు అధిక సంఖ్యలో హాజ రయ్యారు.అనంతరం వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జితేందర్ గౌడ్ (గురుస్వామి) , గంగం క్రిష్ణ మూర్తి (గురుస్వామి) , నర్సింలు (గురుస్వామి) , నగేష్ (గురుస్వామి) , ఎంపిపి పుట్టి విజయ లక్ష్మి , మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ అందె కొండల్ రెడ్డి , భక్తులు , ప్రజలు హాజరయ్యారు.

గత సంవత్సరానికి వీడ్కోలు



పుల్కల్, జనవరి 1 (మనం న్యూస్): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గత సంవత్సరానికి ఘనంగా వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగత సుమాంజలులు పలికారు. మండల కేంద్రమైన పుల్కల్ గ్రామంతో పాటు సింగూర్, పెద్దరెడ్డిపేట, పోచారం, ముద్దాయిపేట, ముదిమాణిక్యం, రాయిపాడ్, ఇసోజిపేట, సుల్తాన్‌పూర్, చౌటకూర్ తదితర గ్రామాలలో చిన్నా పెద్ద వ్యత్యాసం లేకుండా అర్ధ రాత్రి 12 మేల్కొని కేకులు కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. మండల కేంద్రమైన పుల్కల్‌లో యువజన సంఘాల నాయకులు, ఆయా పార్టీల నాయకులు, చిన్నారులు సైతం చిందులు వేస్తూ కేకులు కట్ చేసి సంతోషం వ్యక్తం చేస్తూ ఒకరికొకరు స్వీట్లు తిని పించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

క్రాంతి విజయోత్సవ దివస్

హత్నూర, జనవరి 1 (మనం న్యూస్): మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో సోమవారం 200వ క్రాంతి విజయోత్సవ దివస్‌ను ఘనంగా జరిపారు. గ్రామ నాయకులు కొంతమంది డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మహారాష్ట్ర లోని భీమ కోరేగం(పూణె) గ్రామంలో 28000 మంది పీశ్వాల సైన్యాన్ని యుద్ధంలో ఓడించి 200 మంది మహర్లు 1818 జనవరి 1న అమరులైనారు. వారి జ్ఞాపకార్థం కోరేగంలో అప్పట్లో బ్రిటిష్ వారు నిర్మించిన క్రాంతి విజయోత్సవ స్థూపాన్ని (మహర్) బాబా సాహెబ్ ప్రతి జనవరి 1న సందర్శించి అమరుల త్యాగాలకు నివాళులర్పించే వారు. కావున అంబేద్కర్ ఆశయాలను స్మరిస్తూ నేటి యువత చైతన్యం అయ్యేలా ముచ్చర్ల గ్రామ యువతకు కొంతవరకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీ. రాజ్ కుమార్, టీ. నగేష్, సీహెచ్. విష్ణు, ప్రశాంత్, సయ్యద్, సాజిద్, టీ. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరుబాట

- నేటి నుండి 22 వరకు గ్రామాల్లో సర్వేలు టి. మాస్

సంగారెడ్డి, జనవరి 1, మనం న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం టి. మాస్ ఆధ్వర్యంలో ఈ నెల 2వ తేది నుండి 23 వరకు గ్రామాల్లో సమస్యలపై సర్వేలు చేసి ప్రజలను పోరాటంలోకి దించుతామని ఇందులో భాగంగానే సంగారెడ్డి మండలంలో సైతం, గ్రామ, గ్రామన సర్వేలు చేయడం జరుగుతుందని టి. మాస్ జిల్లా నాయకులు జి. సాయిలు అన్నారు. ఈ రోజు స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ జనవరి మాసంలో 16 నుండి 19వ తేదీ వరకు వచ్చిన సమస్యలబీపై స్థానిక మండల కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహిస్తామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోని ప్రజలను పోరాటంలోకి దించుతామన్నారు. ప్రజాసమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామాల్లో కనీసం రోడ్లు, మంచినీరు, డ్రైనేజీ, వీధిలైట్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, కార్మికులు, రైతులు, కూలీలు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, యువకులు, వికలాంగులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వం సామాజిక అంశాలపై కాలయాపన చేయకుండా దళితులకు 3 ఎకరాల భూమి ఇవ్వాలని, స్మశానవాటిక, ఎస్సీ కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలని, సమస్యలను పరిష్కరించాలని, దళితులపై దాడులు, అత్యాచారాలు అరికట్టాలని, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను దళితులకే సక్రమంగా వినియోగించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ నిరుద్యోగ యువతి, యువకులకు స్వయం ఉపాధికోసం ఉపాధికోసం సబ్సిడీ రుణాలకోసం పెట్టుకున్న వారందరికీ రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి. క్రిష్ణ, శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఏర్పాటులో విద్యార్థుల కృషి ఏనలేనిది

- యూత్‌ఫర్ సేవాను ప్రారంభించిన జెడ్పీటీసీ



కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

దుబ్బాక, జనవరి 1, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు విద్యార్థుల కృషి మరువలేనిదని దుబ్బాక జెడ్పీటిసి వేల్పుల గౌతమి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండెల్లి యెల్లారెడ్డిలు అన్నారు. సోమవారం రోజున మండల కేంద్రంలో రామసముద్రం చెరువుకట్టపై రామలింగారెడ్డి యూత్ ఫర్ సేవాను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు విద్యార్థులు చేసిన కృషి ఎనలేనిదన్నారు. దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే రామలింగారెడ్డి యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ప్రతి గడపగడపకు వెళ్ళి సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి చేరేవిధంగా కృషిచేయాలన్నారు. సేవా కార్యక్రమాల్లో యువత పాత్ర ఎంతో అద్భుతమని, అలాంటి యువకులు టీఆర్ఎస్‌కు వెన్నుదన్నుగా నిలిచి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేలా కృషి చేయాలన్నారు. అనంతరం యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వే సారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ర్యాకం పద్మ శ్రీరాములు, టీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ పర్స కృష్ణ, టీఆర్ఎస్‌వి నియోజకవర్గ ఇంచార్జ్ సురేష్‌గౌడ్, టీఆర్ఎస్‌వి మండల నగర అధ్యక్షులు చిన్నాగౌడ్, రాజశేఖర్, టీఆర్ఎస్‌వి, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో దళితుల అణచివేత

చేర్యాల, జనవరి 1, మనం న్యూస్: కేసీఆర్ పాలనలో దళితులపై దాడులు అధికమయ్యాయని ఎంఆర్పీఎస్ జిల్లా నాయకుడు మల్లిగారి యాదయ్య అన్నారు. సోమవారం స్థానిక పట్టణ కేంద్రంలో జరిగిన సమావేశంలో యాదయ్య పాల్గొని మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో దళితులపై దాడులు అధికమయ్యాయని, నేరెళ్ళ, మంథని, అభంగపట్నం, మండలంలోని వీరన్నపేట సర్పంచ్‌పై దాడులు జరిగాయని అన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో దళితులకు రక్షణ కరువైందని, వెంటనే ఈ దాడులకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బర్రె శ్రీనివాస్, సనవాల ప్రసాద్, దర్శనం వెంకన్న, బండ ఐలయ్య, బాల్‌నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని షెడ్యూల్డు కులాల హక్కుల పరిరక్షణ సమితి చేర్యాల మండల కన్వీనర్ కాటం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకుడు తన అనుచరులతో దాడులు చేయిస్తూ గుండాయిజాన్ని పోషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆ నాయకులపై అట్రాసిటీ కేసు నమోదుచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు ఎం. సూరయ్య, కొమురవెల్లి మండల కన్వీనర్ నర్సింగరావు, కాటం నర్సింలు, యాదగిరి, బడుగు నర్సింలు, ముత్యాల యాదగిరి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు బాల్యమిత్రుడి నూతన సంవత్సర శుభాకాంక్షలు



దుబ్బాక, జనవరి 1, మనం న్యూస్: దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రం గాల్లో ముందుంచుతున్న సీఎం కేసీఆర్ దుబ్బాక ప్రాంతంవాడు కావడం చాలా సంతోషంగా ఉందని సీఎం కేసీఆర్ బాల్య మిత్రు డు బొమ్మెర వెంకటేశం అ న్నారు. సోమవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బాల్యమిత్రుడు బొమ్మెర వెంకటేశం ముఖ్య మంత్రిని హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిరువురు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

స్ఫటిక లింగేశ్వరునికి తైలాభిషేకం



తొగుట, జనవరి 1, మనం న్యూస్: తొగుట మండలం రాంపూర్‌లోని కోటి లింగాల దేవాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ మాధవానంద సర స్వతి స్వామివారు స్ఫటిక లింగేశ్వరునికి సోమవారం 1100 కిలోల నువ్వుల తైలా భిషేకాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తండోప తండాలుగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కొత్త సంవత్సరం అంతా మంచి జరగాలని ఆ దేవున్ని కోరుకున్నట్లు భక్తులు తెలిపారు. తదనంతరం దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కొత్త సంవత్సరంలో కొంగొత్తగా...

- భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు
- 2018కి స్వాగతం పలుకుతూ మహిళల ముగ్గులు







సిద్దిపేట టౌన్, జనవరి 1, మనం న్యూస్ః నూతన సంవత్సరంలో కొత్త ఆలోచనలతో కొత్తగా జీవితాన్ని ప్రారంభించడానికి పట్టణ ప్రజలు ఉవ్విళ్ళూరారు. డిసెంబర్ 31 రాత్రి వెళ్ళిపోగానే వేకువజామున 4 గంటల సమయంలోనే పట్టణ ఆడపడుచులందరూ ఇంటి ము oదు రంగురంగుల హరివిల్లును తలపించేలా అందమైన ఆకృతులలో వారివారి ఇంటి ముందు ముగ్గులను ఏర్పాటు చేశారు. పాత ఆలోచనలు సమసిపోయి కొత్తగా శాంతిని, సంతోషాన్ని, ధనలక్ష్మిని ఇంట్లోకి పిలవడం కోసం అందరికి శుభాకాంక్షలు తెలుపుతూ ఆకాశంలోని హరి విల్లును నేలపైకి దించారు. అనంతరం కొత్త దుస్తులు ధరించి దేవాలయాలలో తమ కొత్త ఆలో చనలకు సరైన రూపం తీసుకురావాలని భక్తిశ్రద్ధలతో ఆయా దేవుళ్ళను వేడుకున్నారు. సంవ త్సరం మొదటి రోజు అవ్వడం, అంతేకాకుండా సోమవారం కావడంతో మహిళలు ఉపవాసం ఉన్నారు. పట్టణంలోని శైవక్షేత్రాలన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి. వేకువజాము నుండే వచ్చే భక్తులతో పట్టణ ఆలయాలన్నీ కిక్కిరిసిపోయాయి. బాధలను చెప్పుకునే భక్తులు ఒకవైపైతే తమ సంతోషాన్ని పదిమందికి చాటే భక్తులు ఇంకో వైపు కనిపించారు. అందులో భాగంగానే పట్టణంలోని కోటిలింగాల దేవాలయం, వెంకటేశ్వర స్వామి దేవాలయంతోపాటు పలు దేవాలయాల్లో అన్నదాన వితరణ ఏర్పాటు చేశారు. యువతీ యువకులు, విద్యార్థుల గ్రీటింగ్ కార్డులు పంచుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. తమ స్నేహం ఎల్లకాలం ఇదేవిధంగా కొనసాగాలని, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పట్టణంలోని దేవాలయాలే కాకుండా మినీ ట్యాంక్‌బండ్ సందర్శనకు వచ్చిన పర్యాటకులతో జాతరను తలపించింది. పట్టణ శివారు ప్రాంతాలలోని సంతాన నాగదేవత దేవాలయం, పుల్లూరు లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం, రేణుకా ఎల్లమ్మ దేవాలయం, రామాలయం, మర్పడగ సంతాన మల్లికార్జున స్వామి దేవాలయం, ముండ్రాయి లక్ష్మీనర్సింహస్వామి దేవాలయాలు ఉదయం వేళ నుండే వచ్చిన భక్తులతో రద్దీగా కనిపించాయి. ఆయా దేవాలయాల్లో దర్శనానికి దాదాపు 2 గంటల సమయం పట్టింది. అయితే ముందుగానే దేవాలయాల్లో ఏర్పాటు చేసిన ముందస్తు ఏర్పాట్లతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగలేదు.









రేగోడ్‌లో

మండల కేంద్రమైన రేగోడ్‌లో యువకులు ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాల నడుమ జరుపుకున్నారు.యువకులు అందరు ఏకమై ఒక చోట చేరి సౌండ్ బాక్సుల నడుమ కేరింతలతో అందరు డ్యాన్సులు చేస్తు అర్ధరాత్రి 12 గంటలకు కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు.2017కు వీడ్కోలు చేప్పి 2018 కి స్వాగతం పలికారు.ఈ 2018 సంవత్సరంలో అందరం కలిసి మెలిసి గా ఉండి మంచిమార్గంలో నడుస్తు అందరికి మంచి చేయాలన్న ఉద్దేశంతో వేడుకలను జరుపుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అంజిబాబు , నవీన్ కుమార్ , రామాగౌడ్ , హరీష్ , యువజన సంఘాల భాద్యులు ఉన్నారు.





నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీఆర్ఎస్వీ ఆర్సీపురం మండల జాయింట్ సెక్రటరి చింటు తదితరులు

ప్రగతి భవన్‌లో కొత్త సంబురం

నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్ లోని ప్రగతి భవన్‌లో సోమవారం ముఖ్య మంత్రి కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రులు, పోలీసు ఉన్నతాధికారులు





సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఉపసభాపతి పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎం మహ్మద్ అలీ



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న డీజీపీ మహేందర్‌రెడ్డి



.... మంత్రి తలసాని శ్రీనివాస్



.... మంత్రి జూపల్లి కృష్ణరావు



.... మహేందర్‌రెడ్డి

తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?

1. తూర్పు దేశాల్లో విప్లవ ప్రతీక అని ఎంఎన్ రాయ్‌ని ప్రశంసించిందెవరు?
   1) స్టాలిన్ 2) లెనిన్
   3) మావోట్సేటుంగ్ 4) చౌఎన్‌లై
2. రాజకీయాల్లో జోక్యం కల్పించుకున్న తొలి సిక్కు మత గురువు ఎవరు?
   1) గురు తేజ్‌బహదూర్
   2) గురు అంగద్ 3) గురు అర్జున్‌సింగ్
   4) గురు గోవింద్‌సింగ్
3. కిందివాటిలో సరైన జత ఏది?
   1) సర్ విలియం స్లీమన్ - థగ్గులను అణిచివేశాడు
   2) కాంప్‌బెల్ - పాలెగాళ్లను అణిచివేశాడు
   3) సర్ థామస్ హిస్లాప్ - పిండారులను అణిచి వేశాడు
   4) పైవన్నీ సరైనవే
4. కలకత్తాలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌ను వైస్రాయ్ రిప్పన్ కాలంలో ఏ సంవత్సరంలో స్థాపించారు?
   1) 1881 2) 1882
   3) 1883 4) 1884
5. ఆర్కాట్‌ను రాబర్ట్ క్లైవ్ ఏ సంవత్సరంలో ఆక్రమించాడు?
   1) 1752 2) 1754
   3) 1756 4) 1757
6. గ్రంథాలయ గాంధీ అని ఎవరిని పిలిచేవారు?
   1) బసవరాజు అప్పారావు
   2) వెలగా వెంకటప్పయ్య
   3) రావిచెట్టు రంగారావు
   4) చెన్నాప్రగడ భానుమూర్తి
7. 1901లో వ్యవసాయదారులకు రుణాలు ఇవ్వడానికి వ్యవసాయ బ్యాంక్ స్థాపించాలని సూచించిన కమిటీ ఏది?
   1) సర్ జేమ్స్ లయల్ కమిటీ
   2) సర్ రిచర్డ్ స్ట్రాచీ కమిటీ
   3) సర్ ఆంథోనీ మాక్‌డోనాల్డ్ కమిటీ
   4) సర్ జాన్ ఉడ్ కమిటీ
8. రేడియో అన్నయ్య అని ఎవరిని పిలిచేవారు?
   1) మాదాల వీరభద్రరావు
   2) చిలుకూరి వీరభద్రరావు
   3) న్యాయపతి రాఘవరావు
   4) వెన్నెలకంటి రాఘవయ్య
9. భారత జాతీయ సైన్స్ కాంగ్రెస్‌ను కలకత్తాలో ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
   1) 1908 2) 1910
   3) 1912 4) 1914
10. స్వదేశీ సంస్థానాల రాజులకు వ్యక్తులను దత్తత తీసుకునే హక్కును బ్రిటిషర్లు ఏ సంవత్సరంలో కల్పించారు?
    1) 1858 2) 1859
    3) 1860 4) 1861
11. అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం తొలి సమావేశం (1943) తాపీ ధర్మారావు అధ్యక్షతన ఎక్కడ నిర్వహించారు?
    1) తెనాలి 2) నూజివీడు
    3) ప్రొద్దుటూరు 4) నంద్యాల
12. 1929లో నవజీవన్ ట్రస్ట్‌ను గాంధీజీ ఏ ప్రాంతంలో ఏర్పాటు చేశారు?
    1) అహ్మదాబాద్ 2) చంపారన్
    3) ఎరవాడ 4) పోర్‌బందర్
13. రజనీగంధ కవితా సంకలనం రాసినవారెవరు?
    1) కాత్యాయనీ విద్మహే 2) వోల్గా
    3) రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
    4) పాపినేని శివశంకర్
14. బ్రిటిషర్లకు వ్యతిరేకంగా భిల్లులు ఎవరి నాయకత్వంలో తిరుగుబాటు చేశారు?
    1) సామ్ బిసాయ్ 2) సేవారాం
    3) చిత్తుర్‌సింగ్ 4) కన్హు
15. 1935లో భారత చరిత్ర కాంగ్రెస్ తొలి సమావేశం ఎక్కడ నిర్వహించారు?
    1) పుణె 2) నాగ్‌పూర్
    3) కటక్ 4) వారణాసి
16. 1921 ఫిబ్రవరి 8న సంస్థానాధీశుల మండలిని ఢిల్లీలో ప్రారంభించిందెవరు?
    1) ఐదో జార్జి 2) ఆరో జార్జి
    3) డ్యూక్ ఆఫ్ కానాట్
    4) ప్రిన్స్ ఆఫ్ వేల్స్
17. ఖైదీల సౌకర్యాల కోసం 64 రోజులు దీక్ష చేసిన జతిన్‌దాస్ ఏ తేదీన మరణించారు?
    1) 1928 మార్చి 23
    2) 1928 ఏప్రిల్ 16
    3) 1929 సెప్టెంబర్ 13
    4) 1929 డిసెంబర్ 13
18. సర్వోదయ ఉద్యమం నాయకుడెవరు?
    1) మినూమసానీ
    2) జయప్రకాశ్ నారాయణ్
    3) అచ్యుత్ పట్వర్థన్
    4) ఎంఎన్ రాయ్
19. 1932లో ఆంధ్రలో బీఏ ఉత్తీర్ణులైన తొలి మహిళ ఎవరు?
    1) పాణకా కనకమ్మ
    2) ఆచంట రుక్మిణి లక్ష్మీపతి
    3) డొక్క సీతమ్మ
    4) న్యాయపతి కామేశ్వరి
20. కిందివాటిలో సరైన జత ఏది?
    1) రాజేంద్ర సింహాజీ - ఆపరేషన్ పోలో
    2) బట్లర్ కమిటీ - 1927
    3) సూర్యసేన్ - మాస్టర్ దా
    4) పైవన్నీ సరైనవే
21. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయ నిర్మాణం ఏ సంవత్సరంలో పూర్తయింది?
    1) 1601 2) 1602
    3) 1604 4) 1606
22. నిజాం రాజ్యం (హైదరాబాద్)లోకి ఆయుధాలను చేరేసిన సిడ్నీ కాటన్ ఏ దేశస్తుడు?
    1) జర్మనీ 2) ఆస్ట్రేలియా
    3) ఇటలీ 4) పోర్చుగల్
23. రంగేళీరాజా అని ఏ మొగల్ రాజును పిలిచేవారు?
    1) రెండో అక్బర్ 2) షా ఆలం
    3) మహ్మద్ షా
    4) రెండో బహదూర్‌షా
24. కార్మిక సంఘాలతో వామపక్షాన్ని రూపొందించడానికి భారత్ వచ్చిన బ్రిటిషర్ ఎవరు?
    1) జార్జి రస్సెల్ 2) జార్జి ఎలిజన్
    3) సర్ స్టాఫర్డ్ క్రిప్స్
    4) ఎ.వి. అలెగ్జాండర్
25. ప్లాసీ యుద్ధం (1757) సమయంలో బెంగాల్ గవర్నర్ ఎవరు?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

హిస్టరీ

    1) రాబర్ట్ క్లైవ్ 2) కార్టియర్
    3) డ్రేక్ 4) వారన్ హేస్టింగ్స్
26. గాంధీజీ.. సబర్మతి ఆశ్రమం నుంచి ఎన్ని రోజులు యాత్ర నిర్వహించి, దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించారు?
    1) 21 2) 23 3) 24 4) 26
27. ఏఐసీసీకి ఎన్నికైన తొలి తెలుగు మహిళ ఎవరు?
    1) ప్రాణకా కనకమ్మ
    2) భారతీదేవి రంగా
    3) దువ్వూరి సుబ్బమ్మ
    4) దుర్గాబాయి దేశ్‌ముఖ్
28. కిందివాటిలో సరైన జత ఏది?
    1) లాండ్ హోల్డర్స్ సొసైటీ - కలకత్తా
    2) రామకృష్ణ మిషన్ - బేలూరు
    3) గేట్‌వే ఆఫ్ ఇండియా - బొంబాయి
    4) పైవన్నీ సరైనవే
29. లీడర్ పత్రిక స్థాపకుడెవరు?
    1) డబ్ల్యూసీ బెనర్జీ
    2) మదన్‌మోహన్ మాలవ్య
    3) విఠల్‌బాయ్ పటేల్
    4) మహ్మద్ ఇక్బాల్
30. నిషాన్- ఎ-పాకిస్తాన్ బిరుదు పొందిన ఏకైక భారతీయుడెవరు?
    1) మహాత్మాగాంధీ 2) జె.బి.కృపలానీ
    3) చరణ్‌సింగ్ 4) మొరార్జీ దేశాయ్
31. రెగ్యులేటింగ్ చట్టం - 1773 ప్రకారం భారత్‌లో ఈస్టిండియా కంపెనీ వ్యాపారం ఎన్ని ఏళ్లకు పరిమితం చేశారు?
    1) 15 2) 20 3) 25 4) 30
32. కిందివాటిలో చివరగా జరిగిన చారిత్రక సంఘటన ఏది?
    1) మీర్ ఉస్మాన్ అలీఖాన్ లొంగుబాటు
    2) గోవా విముక్తికి ఆపరేషన్ విజయ్ నిర్వహణ
    3) అల్లూరి సీతారామరాజు మరణం
    4) క్రిప్స్ రాయబారం
33. సర్వేంట్స్ ఆఫ్ ద పీపుల్ సొసైటీ స్థాపకుడెవరు?
    1) లాలాలజపతిరాయ్
    2) సురేంద్రనాథ్ బెనర్జీ
    3) జార్జియూల్ 4) గోపాలకృష్ణ గోఖలే
34. రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలి గ్రంథాన్ని బెంగాలీ భాషలో ఏ సంవత్సరంలో ముద్రించారు?
    1) 1910 2) 1911
    3) 1912 4) 1913
35. మహాత్మాగాంధీ తన ఐదో కుమారుడిగా ఎవరిని ప్రకటించారు?
    1) ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్
    2) జి.డి.బిర్లా 3) పొట్టి శ్రీరాములు
    4) జమ్నాలాల్ బజాజ్
36. హిందూ, ముస్లిం వాస్తు శైలిలో నిర్మించిన నిర్మాణం ఏది?
    1) విఠలాలయం 2) పద్మమహల్
    3) ముత్యాలశాల 4) బులంద దర్వాజా
37. 1914లో కలకత్తాలో నిర్వహించిన తొలి భారతీయ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడెవరు?
    1) శాంతిస్వరూప్ భట్నాగర్
    2) జమ్నాలాల్ బజాజ్
    3) ప్రపుల్ల చంద్రరాయ్
    4) అశుతోశ్ ముఖర్జీ
38. షాజహాన్ పాలనా కాలంలో భారత్‌ను సందర్శించిన ఇటలీ యాత్రికుడెవరు?
    1) నికోలాయ్ మనుక్సి
    2) ట్రావెర్నియర్ 3) బెర్నియర్
    4) నికోలాకోంటి
39. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జయంతిని అక్టోబర్ 11ను ఏ పేరుతో నిర్వహిస్తారు?
    1) కుష్టువ్యాధి నిర్మూలన దినోత్సవం
    2) జాతీయ సమైక్యత దినోత్సవం
    3) ప్రజాస్వామ పరిరక్షణ దినం
    4) కిసాన్ దినోత్సవం
40. బిపిన్ చంద్రపాల్ రాజకీయ గురువు ఎవరు?
    1) బాలగంగాధర్ తిలక్
    2) మహాదేవ గోవింద రనడె
    3) డబ్ల్యూసీ బెనర్జీ
    4) సురేంద్రనాథ్ బెనర్జీ
41. భరత ఖండంబు చక్కని పాడియావు.. అనే దేశభక్తి గేయాన్ని రాసిందెవరు?
    1) కాశీనాథుని నాగేశ్వరరావు
    2) చిలకమర్తి లక్ష్మీనరసింహం
    3) రాయప్రోలు సుబ్బారావు
    4) గురజాడ అప్పారావు
42. భారతదేశంలో మొదటి మహిళా న్యాయవాది ఎవరు?
    1) లీలా శాంసన్ 2) టి.మీనాకుమారి
    3) దుర్గాబాయి దేశ్‌ముఖ్
    4) కార్నేలియా సోరాబ్జీ
43. నేతాజీ బోస్.. విమాన దుర్ఘటనలో తైపీ ప్రాంతంలో ఏ తేదీన అదృశ్యమయ్యారు?
    1) 1946 ఆగస్టు 18
    2) 1945 అక్టోబర్ 18
    3) 1945 ఆగస్టు 18
    4) 1946 నవంబర్ 16
44. తొలి తెలుగు పత్రిక సత్యదూత ఎక్కడ ప్రచురించారు?
    1) మద్రాస్ 2) బెంగళూరు
    3) బళ్లారి 4) కోయంబత్తూరు
45. హైదరాబాద్ రాజ్యంలో కామ్రేడ్స్ అసోసియేషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
    1) 1939 2) 1941
    3) 1943 4) 1944
46. దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ జయంతిని డిసెంబర్ 3న ఏ దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించారు?
    1) యోగా దినోత్సవం
    2) అమరవీరుల సంస్మరణ దినోత్సవం
    3) కార్మిక దినోత్సవం
    4) వ్యవసాయ విద్యా దినోత్సవం
49. సైనికత్వం, సామ్రాజ్యవాదం.. పెట్టుబడిదారీ వ్యవస్థకు జన్మించిన కవల పిల్లలు అని అన్నదెవరు?
    1) బిపిన్ చంద్రపాల్
    2) బాలగంగాధర్ తిలక్
    3) లాలాలజపతిరాయ్
    4) అరవింద ఘోష్
50. హైదరాబాద్ కంటింజంట్ సైన్యాన్ని ఏర్పాటు చేసినవారెవరు?
    1) విలియం పామర్ 2) హెన్నీ రస్సెల్
    3) హెచ్‌సీ బ్రిగ్స్ 4) కల్నల్ డేవిడ్‌సన్
51. త్యాగశీలి దొడ్డి కొమరయ్య ఏ తేదీన మరణించారు?
    1) 1946 జూలై 4
    2) 1946 ఆగస్టు 14
    3) 1946 సెప్టెంబర్ 16
    4) 1946 అక్టోబర్ 4
50. బ్రిటిషర్ల కాలంలో మద్రాస్‌లో కరణంను ఏమని పిలిచేవారు?
    1) బనియా 2) తలవరి
    3) దుబాసీ 4) కనకపిళ్లై
51. తెలంగాణ సాయుధ పోరాటం - దాని పాటలు రాసిందెవరు?
    1) రావి నారాయణరెడ్డి
    2) చండ్ర రాజేశ్వరరావు
    3) పుచ్చలపల్లి సుందరయ్య
    4) తరిమెల నాగిరెడ్డి
52. జనగణమన జాతీయగీతాన్ని ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తొలిసారి ఆలపించారు?
    1) 1911 కలకత్తా 2) 1916 లక్నో
    3) 1917- కలకత్తా 4) 1920 నాగ్‌పూర్
53. తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?
    1) వరంగల్ జైలు
    2) మామనూర్ జైలు
    3) నిజామాబాద్ జైలు
    4) చంచల్‌గూడ జైలు
54. హైదరాబాద్‌లో విక్టోరియా మెమోరియల్ అనాథాశ్రమాన్ని ఎవరు స్థాపించారు?
    1) మీర్ మహబూబ్ అలీఖాన్
    2) సికిందర్ జా
    3) మీర్ ఉస్మాన్ అలీఖాన్
    4) అఫ్జల్ ఉద్దౌలా
55. ప్రాచీన కట్టడాల సంరక్షణ చట్టాన్ని కర్జన్ కాలంలో ఏ సంవత్సరంలో చేశారు?
    1) 1901 2) 1902
    3) 1903 4) 1904

సమాధానాలు

1) 2; 2) 3; 3) 4; 4)2; 5)1;
6) 2; 7) 3; 8) 3; 9) 4; 10) 3;
11) 1; 12)1; 13) 4; 14) 2; 15) 1;
16) 3; 17) 3; 18) 2; 19) 4; 20)4;
21) 3; 22) 2; 23) 3; 24) 2; 25) 3;
26) 4; 27) 1; 28) 4; 29)2 ; 30) 4;
31) 2; 32) 2; 33) 1; 34) 1; 35) 4;
36) 2; 37) 4; 38) 1; 39) 3; 40)4;
41) 2; 42) 4; 43) 3; 44) 1; 45)1;
46) 4; 47) 3; 48) 2; 49)1; 50) 4;
51) 3; 52) 1; 53) 2; 54)1; 55)4.

The synonym of unstinted is

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The World Book Fair (1)/ to be held from January 6 to 14 (2)/ here is having (3)/ a dominant green theme. (4)/ No error (5)

2. Public Works Department officials (1)/ stepped up the discharge from the dam (2)/ to recharge groundwater table, (3)/ improve water supply and meet irrigation need. (4)/ No error (5)

3. A three-judge Bench of Supreme Court on Friday dismissed a petition (1)/ for "one nation, one education board" (2)/ to end disparity in knowledge dissemination (3)/ during the formative years of a child. (4)/ No error (5)

4. While the government is moving ahead(1)/ to implementing mandatory hallmarking of gold, (2)/ which is likely to impart transparency to the jewellery sector, (3)/ several in the trade are resisting its execution.(4)/ No error (5)

5. Drinking water pipes made of stainless steel for transporting water (1)/ are not only after filtration good for health (2)/ but also stop leakage of potable water, (3)/ a precious commodity today. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) People who believe in good luck are more optimistic, more satisfied with their lives, and have better moods.

B) Some encourage the belief in luck as a false idea, but which may produce positive thinking, and alter one's responses for the better.

C) In personality psychology, people reliably differ from each other depending on four key aspects: beliefs in luck, rejection of luck, being lucky, and being unlucky.

D) If "good" and "bad" events occur at random to everyone, believers in good luck will experience a net gain in their fortunes, and vice versa for believers in bad luck. Thus, a belief in good luck may actually be an adaptive meme.

E) According to this theory, one who ascribes their travails to "bad luck" will be found upon close examination to be living risky lifestyles.

F) Others feel a belief in luck has more to do with a locus of control for events in one's life, and the subsequent escape from personal responsibility.

6. What is the SECOND sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) E

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No. 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. Their bantering talk seemed ____, but in fact it masked an underlying ____.
1) hostile, antipathy
2) amicable, antagonism
3) jovial, assumptions
4) exasperating, frustrations
5) friendly, geniality

12. Iodine deficiency is ____ in these remote mountain regions; however, it is no longer ____ in the lowlands where iodized salt is available.
1) recorded, unusual
2) rare, sporadic
3) eradicated, common
4) endemic, prevalent
5) diagnosed, controlled

13. A sudden combustion broke ___ at the repository and forced the labourers to ____ the premises.
1) down, empty 2) out, evacuate
3) up, send 4) into, remove
5) even, vacate

14. The mission of cleaning up the Ganga will remain____ without first cleaning the Yamuna - the biggest ____of pollutants into the Ganga.
1) intact, provider
2) integral, supplier
3) vital, dealer
4) incomplete, contributor
5) prominent, trader

15. The Dutch environment is ___ for start-ups and the country ___ companies from all over the world.
1) conducive, attracts
2) favourable, resists
3) hopeful, denounces
4) hostile, draws
5) intimidating, magnetizes



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జనరల్ ఇంగ్లిష్

Directions (Q.No. 16-20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

The idea of holding the World Telugu Conference was first mooted during Sri P. V. Narasimha Rao's chief ministership. But the efforts could not succeed because of two movements. Afterwards Sri Jalagam Vengal Rao's ministry came into power. The government decided to hold the All India Telugu cultural conference to achieve the desired cultural unity. The All India Telugu cultural conference was held for a period of one week after the Ugadi Festival in 1974. Taking into account the enthusiasm that was manifest during the conference, it was decided to hold the First World Telugu Conference during the Ugadi Festival of 1975. Immediately the reception committee and various sub-committees were constituted and the work had been started in right earnest in the month of July 1974. Officials and non-officials, the ruling party and the opposition parties extended their **unstinted** cooperation in organizing the conference. The office of the reception committee started functioning under the guidance of the General Secretary in the Ravindra Bharathi auditorium in July 1974 itself. The Reception Committee was registered under Societies Registration Act. It was also decided to hold programmes like the following: processions, seminars, symposia, felicitations, cultural programmes, book publication, special postal stamp release, Telugus through the ages exhibition. Various sub-committees were asked to look after the planning and execution of these programmes. The expenditure was expected to be Rs. 30 lakhs. The state government released a special grant of Rs. 10 lakhs. It was decided to collect the rest of the money through advertisements, donations and cultural programmes by cine artistes. The government constituted the reception committees, the executive committee, 25 sub-committees and one coordination committee. To get the cooperation of Telugus in other states regional committees were also constituted. These regional committees were of great help in selecting the delegates to the conference, in organizing cultural programmes in those areas and in publishing souvenirs. The year 1975 was declared as the "Telugu Cultural Year" by the state government. Cultural festivals were conducted colourfully and enthusiastically at different places with the assistance of the Academies in the state to **arouse** enthusiasm among the people towards the ensuing First World Telugu Conference. The State Government had issued orders to sing the song "Ma Telugu Talliki Malle Poodanda" composed by Sri Sankarambadi Sundaracharlyulu, compulsorily, after "Vande Mataram" at all the public meetings from November 1. The publicity wing of the conference had published a number of articles for introducing the aims of the conference and the efforts being made for the success of the event. In this connection eight issues of "Telugu Vani", a renowned publication, were released once in ten days. Special supplements were brought out by many journals during the conference.

16. Which of the statements is true as per the passage?
a) The government decided to hold the All India Telugu cultural conference in order to reduce the differences.
b) The All India Telugu cultural conference was held for a period of one week preceding the Telugu New Year.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

17. Identify the wrong statement.
1) The First World Telugu Conference was held after the Ugadi Festival in 1974.
2) Regional committees were of great help in selecting the delegates to the conference.
3) There was great cooperation between the ruling party and the opposition parties in organizing the conference.
4) The government set up several committees to organize the event.
5) Sub-committees were assigned the task of planning and execution of programmes.

18. Which of the statements is true as per the passage?
a) The state government had issued orders to sing Vande Mataram at all the public meetings from November 1, composed by Sri Sankarambadi Sundaracharlyulu.
b) Singing of 'Ma Telugu Talliki Malle Poodanda' at all the public meetings from November 1 was made obligatory.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

19. The synonym of unstinted is:
1) Uncommitted
2) Apathetic 3) Casual
4) Generous 5) Lethargic

20. The antonym of arouse is:
1) Dampen 2) Awaken
3) Stimulate 4) Produce
5) Stir

Directions: (Q.No.21-23) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. This act was a signal to his victim's friends that he was someone to be reckon with.
1) reckoned with 2) reckon at
3) reckon for 4) reckoned too
5) No correction required

22. The language of Darwin was intelligible to experts and non-expert like.
1) to expert and non-experts likewise
2) to experts and non-experts like
3) to experts and non-experts alike
4) for expert and non-experts likely
5) No correction required

23. German leaders denounced the attacks and pleaded for tolerance.
1) denouncing the attacks and pleaded for tolerance
2) denounced the attacks and pleading by tolerance
3) denounced the attacks and pleads for tolerance
4) denounces the attacks and pleaded to tolerance
5) No correction required

KEY

1) 3	2) 4	3) 1	4) 2	5) 2
6) 5	7) 5	8) 3	9) 1	10) 4
11) 2	12) 5	13) 2	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 4	20) 1
21) 1	22) 3	23) 5		

దళితులపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి



రాయపోల్, జనవరి 1, మనం న్యూస్‌: దళితులపై దాడి చేసిన చిట్టి దేవేందర్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని రాయపోల్ మండల కేంద్రంలో దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సేవా సమితి అధ్యక్షులు సతీష్ మాటాడుతూ కొండపాక మండలంలో దళిత నాయకులపై దాడి చేసిన చిట్టి దేవేందర్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలన్నారు. దొరలకు పోలీసులు వత్తాసుపలుకుతూ ఎస్సీ, ఎస్టీ కేసులు పేరుకుమాత్రమే నమోదు చేస్తున్నారన్నారు. దళితులపట్ల నిర్లక్ష్యంవహిస్తే సహించేది లేదన్నారు. ఈకార్యక్రమంలో విష్ణు, స్వామి, సాయిలు, పర్శరాములు, శేఖర్, చంద్రం పాల్గొన్నారు.

సర్పంచ్‌కు పితృవియోగం

కొడిపల్లి , జనవరి 1 , మనం న్యూస్‌:రాజీపేట గ్రామ సర్పంచ్ మహ్మద్ పాషా తండ్రి మహ్మద్ ఖాజామీయా ఆదివారం సాయంత్రం మృతి చెందాడు.మహ్మద్ ఖాజామియా సంవత్సర కాలం నుండి అనారోగ్యంతో భాదాపడుతున్నారు.

మండల వైస్ ఎంపిపి సున్నం సతీష్ ,మండల రైతు కన్వీనర్ సారా రామాగౌడ్ (మాజి జెడ్పీటిసి) ,దివ్య మైపాల్ రెడ్డి , బెస్త లక్ష్మన్, మాజి సర్పంచ్‌లు పటేల్ కిష్టమ్మ ,మన్నే దుర్గయ్య , వార్డు సభ్యులు అమృత సత్యాగౌడ్ , వసంత యాదాగౌడ్ , మా సాని నర్సమ్మ నర్సింలు , భిక్షపతి , శ్రీనివాస్ , పాండు ,గ్రామ రైతు సమన్వయ కమి టి,టిఆర్ఎస్‌నాయకులు మహ్మద్‌పాషానుపరామర్శి ంచారు.

గొల్లకుర్మలు గొర్రెలకు ఇన్సూరెన్స్ చేయించాలి

- మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
- మండల పశువైద్యాధికారి దీప్తి



మిరుదొడ్డి, జనవరి 1, మనం న్యూస్‌: రాష్ట్ర ప్రభుత్వం గొల్లకుర్మలు ఆర్థికంగా ఎదిగేందుకు అందించిన గొర్రెలకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని పశువైద్యాధికారి దీప్తి అన్నారు. సోమవారం మనం న్యూస్‌తో మాట్లా డుతూ ఇప్పటికీ మిరుదొడ్డి మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో 26 గొర్రెలను, అందెలో 35, వీరారెడ్డిపల్లిలో 36, రుద్రారంలో 33, ధర్మా రంలో 11, అల్వాలలో 31, మల్లుపల్లిలో 16, కాసులాబాద్‌లో 22, చె ప్యాలలో 25, మోతెలో యూనిట్ 1 -23, యూనిట్ 2 -18, మిరు దొడ్డిలో యూనిట్ 1-12, యూనిట్ 2 - 37, భూంపల్లిలో 27, జంగ పల్లిలో 26, అల్మాజీపూర్‌లో 26, ఖాజీపూర్‌లో 39, అక్బర్‌పేట్‌లో 6 మొ త్తం 449 గొర్రెలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిరుదొడ్డి మండల రైతులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గుండెపోటుతో వర్క్ ఇన్‌స్పెక్టర్ మూర్తి మృతి



మృతి చెందిన శంకర్ నాయక్ (ఫైల్ ఫోటో)

పాపన్నపేట , జనవరి 1 , మనం న్యూస్ : మండల పరిధిలోని పోమ్ల తాండాకు చెందిన శంకర్ నాయక్ (54) సోమవారం ఉదయం గుండె పోటుతో మృతిచెందారు.శంకర్ గత కొన్ని సంవ త్సరాలుగా ఇరిగేషన్ శాఖలో వర్క్ ఇన్స్పెక్టర్‌గా విధులు చేపట్టారు.శంకర్ మె దక్‌లో నివాసం ఉండగా సోమవారం ఉద యం మృతి చెందాడు.శంకర్ అంత్యక్రియలు పోమ్ల తాండాలో జరిగాయి.

సమస్యల్లో అగ్నిమాపక కేంద్రం



ఇతర ప్రాంతాల నుండి ఫైర్ ఇంజన్‌లో నీటిని నింపుతున్న దృశ్యం



గజ్వేల్, జనవరి 1, మనం న్యూస్‌: సంఘటనలు ఎక్కడ జరిగినా అగ్నిమాపక శాఖకు నీళ్ల సౌకర్యం ముఖ్యం. కానీ ఇక్కడ మాత్రం నిర్లక్ష్యం. రాష్ట్రానికే ఆదర్శమంటూ గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులపై రాష్ట్ర, దేశ స్థాయిలో భేష్ అనే విధంగా ఉన్నా అగ్నిమాపక కేంద్రంపై చిన్నచూపు వీడడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి మంత్రి గీతారెడ్డి చేతు లమీదుగా తూప్రాన్ రోడ్డులో అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని అగ్నిమాపక కేంద్రంలో సరైన నీటి సౌకర్యం లేక అగ్నిమాపక సిబ్బంది నానా అవస్థలు పడుతున్నారు. ఉమ్మడి పరిపాలనలో గజ్వేల్‌లో అగ్నిమాపక కేంద్రం లేక ఎన్నో అగ్నిప్రమాదాలు జరిగి కోట్ల రూపాయల ఆస్తులు నష్టపోయారు. ప్రమాదాలు జరిగితే మేడ్చల్, రామాయంపేట, సిద్దిపేట ప్రాంతాల నుండి అగ్నిమాపక వాహనాలు వచ్చేవి. గజ్వేల్ నేతల కోరిక మేరకు అప్పట్లో భారీ పరిశ్రమల శాఖ మంత్రి గీతారెడ్డి గజ్వేల్ నియోజకవర్గం నుండిక ప్రాతినిధ్యం వహించడం, ఆమె కృషితో అగ్నిమాపక కేంద్రం మంజూరు కాగా అక్కడ ఎలాంటి సౌకర్యాలు లేక కొన్ని రోజులు ప్రారంభానికి నోచుకోలేదు. అనంతరం నర్సారెడ్డి శాసనసభ్యునిగా ఎన్నికవడంతో అక్కడ కొన్ని సౌకర్యాలతో అగ్నిమాపక కేంద్రం ప్రారంభమైంది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అగ్నిమాపక కేంద్రంలో సిబ్బంది పెరిగారు తప్ప అక్కడ ఎలాంటి సౌకర్యాలు తీరలేదు. ముఖ్యంగా వేసవి వచ్చిందంటే చాలు ఇక్కడ అగ్ని ప్రమాదాలకు కొదువ ఉండదు. రాష్ట్రాన్ని పరిపాలించే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రా తినిధ్యం వహించే గజ్వేల్‌లోని అగ్నిమాపక కేంద్రంలో సమస్యలను పరిష్క రించకుంటే వచ్చే వేసవిలో ఎలాంటి పరిస్థితులు ఉంటాయో ప్రస్తుతం నియోజకవర్గంలో సుమారు 20కి పైగా పత్తి జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. అగ్నిమాపక కేంద్రంలో ఒకే వాహనం ఉండడంతో ప్రమాదాలు భారీ ఎత్తున జరిగితే రామాయంపేట, సిద్దిపేట కేంద్రం వారు రాకతప్పడం లేదు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ అగ్నిమాపక కేంద్రంపై దృష్టిసారించి సమస్యలను తీర్చాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

నూతన టెక్నాలజీతో మరింత ముందుకు



కేకు కట్ చేస్తున్న పోలీస్ కమీషనర్



కమీషనరేట్ సిబ్బందితో పోలీస్ కమీషనర్

సిద్దిపేట, జనవరి 1, మనం న్యూస్ ప్రతినిధి: ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పని చేయాలని సిద్దిపేట కమీషనరేట్‌కు మంచి పేరు తీసుకురావాలని సిద్దిపేట పోలీస్ కమీషనర్ శివకుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కమీషనరేట్‌లో ఉన్న అధికారులు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని, ఇప్పటి వరకు హోంగార్డు ఆఫీసర్ నుండి అడిషనల్ డిసిపి వరకు అందరూ బాగా కష్టపడి పని చేయడం వలన కమీషనరేట్‌కు మంచి పేరు వచ్చిందని తెలిపారు. 2018 సంవత్సరంలో మరింత టెక్నాలజీ ఉపయోగించి కమీషనరేట్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అధికారులు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా డిజిపి చూపించిన లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు. కమీషనరేట్‌కు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. అనంతరం పోలీస్ కమీషనరేట్ అధికారులు, సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి నర్సింహారెడ్డి, అడిషనల్ సిపి ఏఆర్ బాపురావు, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఏసిపిలు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఉచిత వాటర్ ట్యాంకర్ ప్రారంభించిన ఏఎంసీచైర్మన్



వాటర్ ట్యాంకర్ ప్రారంభిస్తున్న ఏఎంసీ ఛైర్మన్

దౌల్తాబాద్, జనవరి 1, మనం న్యూస్‌: స్వంత గ్రామమైన నగొల్లపల్లిలో రణం ఈశ్వరమ్మ స్మారకార్థం ఉచిత మంచినీటి ట్యాంకర్ నుప్రారం భించానని ఏఎంసి చైర్మన్ రణం జ్యోతి గౌడ్ అన్నారు. సోమవారం గొడు గుపల్లిలో దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సహకారంతో ఉచిత మం చినీటి ట్యాంకర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రా మంలో ఎలాంటి శుభకార్యాలు జరిగినా, మరే ఇతర కార్యక్రమాలు జరిగినా ఉ చితంగా నీటిని సరఫరా చేస్తామని, మరిన్ని వివరాలకు తనను సంప్రదించాలని సూచించారు.

బీసి హాస్టల్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కొల్చారం , జనవరి 1 , మనం న్యూస్‌:మండల కేంద్రమైన కొల్చారం బీసి హాస్టల్‌లో సోమవారం నాడు నూతన సంవత్సర వేడుకలను విద్యార్థుల మధ్య ఘనంగా జరుపుకున్నారు.హాస్టల్ వార్డెన్ నాగరాజు గౌడ్ 2018 సంవత్సరానికి సంబంధించిన కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఏటా విద్యార్థుల మధ్య నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది , విద్యార్థులు ఉన్నారు.



కొల్చారం బీసి హాస్టల్‌లో నూతన సంవత్సర వేడుకలు

ప్రమాదవ శాత్తు మహిళ మృతి


నీటిలో పడి చనిపోయిన యశోద

హవేలిఘనపూర్ , జనవరి 1 , మనం న్యూస్, ప్రమాదవ శాత్తు ఐలేరు ఏటిలో పడి వివాహిత మహిళల మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సర్దన గ్రామంలో చోటు చేసుకుంది.సోమవారం పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం సర్దన గ్రామానికి చెందిన పిల్లి యశోద (28) ఆదివారం ఉదయం బట్టలు ఉతికేందుకు గ్రామ శివారులోని ఐలేరు ఏటిలోకి వెళ్ళింది.రాత్రి సమయం ముగిస్తున్న యశోద ఇంటికి రాకపోవడంతో కుటింబికులు వెతికారు.ఈ క్రమంలో బట్టలు ఉతుకున్న ఐలేరు ఏటి వద్ద ఉన్న బట్టలను గుర్తించి సోమవారం ఉదయం మృత దేహం నీటిపై తేలడంతో మృత దేహాన్ని గుర్తించి బయటకు తీసారు.హవేలిఘనపూర్ ఎస్సై శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.మృత దేహాన్ని పంచనామ నిర్వహించి అనంతరం శవ పరీక్ష నిమిత్తం కొరకు మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.కుటింభీకుల ఇచ్చిన ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.మృతురాలికి కొడుకు , కూతురు ఉన్నారు.

వర్గీకరణ బిల్లును చట్టం చేయాలి

- ఎమ్మార్పీయస్ డిమాండ్


మాట్లాడుతున్న దృశ్యం

మెదక్ , జనవరి 1 , మనం న్యూస్ ః పార్లమెంటు సమావేశాలు ముగిసే లోపే ఎబిసిడి వర్గీకరణ బిల్లును చట్టం చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు బాల్‌రాజ్ డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక ఐబిలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అఖిల పక్షాన్ని డిల్లికి తీసుకెళ్ళి ఎంపిల ధ్వారా పారమెంటులో ఎబిసిడి వర్గీకరణ బిల్లుకు ఒత్తిడి తేవాలని అన్నారు.ఈ సమావేశాలు ముగిసే లోపు బిల్లును ఆమోదం చెందేలా చట్టం చేయాలన్నారు.లేని పక్షంలో 1 వ తేది నుండి 5 వ తేదిల వరకు నిరాహార దీక్షలు కొనసాగుతాయని వర్టీకరణ బిల్లులు శాస్వత పరిష్కారం అయ్యే వరకు దర్మయుద్ధ పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ , సిద్దిరాములు , యాదగిరి , రమేష్ , శంకర్ , మల్లేశం , క్రాంతి , శివశంకర్‌లు ఉన్నారు.

576 రోజులకు చేరుకున్న రిలే దీక్షలు



తొగుట, జనవరి 1, మనం న్యూస్ః మల్లన్న సాగర్ ముంపు గ్రామమైన వేములఘాట్‌లో రిలేనిరాహార దీక్షలు సోమవారం 576 రోజులకు చేరుకున్నాయి. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ వారి గ్రామాన్ని ముంపు నుండి తప్పించే వరకు వారికి ఎలాంటి పండుగ ఉండదని, ఎప్పుడైతే వారి గ్రామానికి న్యాయం జరుగుతుందో ఆ రోజే అన్ని పండుగలు ఒకేసారి జరుపుకుంటామని, అప్పటి వరకు వారి పోరాటాన్ని ఇలాగే కొనసాగిస్తామన్నారు. ఈ దీక్షల్లో రాయల్స్ యూత్ అసోసియేషన్‌వారు పాల్గొన్నారు.

నిరుపేదలందరికి డబుల్ ఇండ్లను కట్టిస్తాం

- ఎమ్మెల్యే రామలింగారెడ్డి
- తుక్కాపూర్‌లో డబుల్ ఇండ్ల పరిశీలన

తొగుట, జనవరి 1, మనం న్యూస్ః అర్హులైన నిరుపేదలందరికి డబుల్ ఇండ్లను కట్టిస్తామని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ సోలిపేట రామలింగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తుక్కాపూర్‌లో ఉన్న నిరుపేదలైన కాశవారికి డబుల్ ఇండ్ల నిర్మాణానికి స్థల పరిశీలన చేసి మాట్లాడారు. పూరి గుడిసెలో జీవిస్తున్న ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టించాలనే ధృఢ సంకల్పంతో సీఎం కేసీఆర్ నిర్ణయించుకున్న మానస పుత్రికగా డబుల్ ఇండ్ల నిర్మాణం బంగారు తెలంగాణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం డబుల్ ఇండ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు ఎమ్మెల్యే రామలింగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు జీడిపల్లి రామిరెడ్డి, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.


డబుల్ ఇండ్ల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

24 గంటల కరెంటు పట్ల టీఆర్ఎస్ శ్రేణుల హర్షం

తొగుట, జనవరి 1, మనం న్యూస్ః తొగుట మండలంలో టీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వం కొత్త సంవత్సరం నుండి ప్రారంభించిన 24 గంటల కరెంటు పట్ల హర్షం వ్యక్తం చేశారు. వారు తొగుట మండలంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇంత వరకు ఏ ప్రభుత్వం కూడా అమలు చేయని పథకాలను తెలంగాణ ప్రభుత్వం చేపడుతుందని, ఇంతకుముందున్న ప్రభుత్వాలు 9 గంటల కరెంటు కూడా పూర్తి స్థాయిలో ఇవ్వలేదని, రైతులు కరెంటు లేక పొలాలు ఎండిపోయి ఆత్మహత్యలకు పాల్పడేవారని, రాత్రి, ఉదయం ఇచ్చే కరెంటు వల్ల రైతులు ఇబ్బందులు పడేవారని, కొందరు కరెంటు షాక్‌లతో చనిపోయేవారని, కానీ తెలంగాణ ప్రభుత్వం రైతుల కష్టాలను అర్థం చేసుకొని వారికి నిరంతర 24 గంటల కరెంటు అమలు చేయడం అనేది దేశంలోనే చారిత్రాత్మక విషయమని, అది సీఎం కేసీఆర్ ప్రభుత్వ ఘనత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ అధ్యక్షులు మల్లారెడ్డి, ఏఎంసి చైర్మన్ కనకయ్య,


రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ ఏల్పుల స్వామి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సత్య సాయి సేవలు విస్తరింప చేయాలి


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

మెదక్ , జనవరి 1 , మనం న్యూస్ ః పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరాన్ని అహ్వానిస్తు సత్యసాయిబాబా మందిరంలో ఆదివారం రోజు సాయి భక్తులు సర్వమతా సంకీర్తనలను అలపించారు.అనంతరం నూతన సంవత్సర వేడుకలలో భాగంగా కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో సత్య సాయి సేవలను విస్తరింప చేయాలని అందుకు సభ్యుల సహాకారలు ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శిరిగ ప్రభాకర్ , మహిళా కన్వీనర్ రుక్మిణి , కోకన్వీనర్‌శ్రీరామ్,సత్యనారాయణతో పాటు పిఆర్‌ఓ మంగ శంకర్‌గౌడ్‌లు ఉన్నారు.

వాసవి వనితల నూతన కార్యవర్గం ఎన్నిక

మెదక్ , జనవరి 1 , మనం న్యూస్ ః మెదక్ వాసవి క్లబ్ మరియు వ నితా క్లబ్‌ల నూతన కార్యవర్గం సోమవారం భాద్యతలు స్వీకరించారు.మెదక్‌లోని వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం


వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శిలు

2018 సం వత్సరంకుగాను వాసవి క్లబ్ అధ్యక్షులుగా కాముని రాధాక్రిష్ణ , ప్రదాన కార్య దర్శిగా బొందుగుల లక్ష్మి నారాయణ , కోశాధికారిగా కొమ్ము శ్రీనివాస్ బాద్య తలు స్వీకరించారు.అలాగే వనిత క్లబ్ అధ్యక్షురాలుగా కాముని రుక్మిణి , ప్రధాన కార్యదర్శిగా ఐత స్వరూప , కోశాదికారిగా వసంతలు భాద్యతలు స్వీక రించారు.ఈ ఎన్నిక వాసవి క్లబ్ జోన్ చైర్మన్ గంజి శ్రీనివాస్ , జిల్లా కోశాధికారి పురం వెంకట నారాయణ , శివనంది నారాయణ సమక్షంలో కార్యవర్గం భా ద్యతలు స్వీకరించారు.మొదటి సేవలో భాగంగా పేదలకు చీరల పంపిణి చేశా రు.ఈ కార్యక్రమంలో క్లబ్ భాద్యులు పుండరికం , కొండ శ్రీనివాస్ ,మ చ్చేంద్రనాథ్ , రాగి వనజ , వింద్యా , సంతోషి, శంకర్ తదితరులున్నారు.

ఎస్పీకి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పోలీసులు

సంగారెడ్డి, జనవరి 1, మనం న్యూస్ బ్యూరోః ఆంగ్ల నూతన క్యాలేండర్ సంవత్సరం మొదటి రోజు కావడంతో సోమవారం నాడు సంగారెడ్డి జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు అందరు జిల్లా ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియపారు. వీరితో పాటు స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, డిసిఆర్‌బి లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, జిల్లా ఆయుధాగార డిఎస్పీ, ఆర్‌లు, ఆర్ఎస్‌ఐలు, ఐటి కొర్ టీం సభ్యులు జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది ఎస్పీ కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీతో కేక్‌ను కట్‌చేయించడం జరిగింది. ఈ శుభాకాంక్షలు తెలిపిన వారిలో డిఎస్పీ శ్రీనివాస్ కుమార్, సీతారం, నల్లమల రవి, ఎఆర్‌డిఎస్పీ సంజీవ్, సిఐలు రామక్షష్ణా రెడ్డి, నరేందర్, సంజయ్ కుమార్, సురేందర్ రెడ్డి, నాగరాజు, ఆర్ఐ హరిలాల్, డానియల్, కష్ణ, ఎస్ఐలు దశరథ్, లక్ష్మారెడ్డి, యాదవ్ రెడ్డి, డిపిఓ సూపరింటెండెంట్ సిరాజుద్దీన్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గారెడ్డి, ఆసిఫ్ అలీ తదితరులు ఉన్నారు.


ఎస్పీకి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపున్న పోలీసులు

తునికి నల్లపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

- **అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్న జెడ్పీటిసి సార యాదమ్మ రామాగౌడ్**




ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

కౌడిపల్లి , జనవరి 1 , మనం న్యూస్ః తునికి నల్లపోచమ్మ ఆలయంలో అమ్మవారికి ఓడిబియ్యం జెడ్పీటిసి సార యాదమ్మ రామాగౌడ్ మొక్కులు చెల్లించుకున్నారు. సోమవారం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారికి ఓడిబియ్యం పోసి మొక్కు చెల్లించుకున్నారు.అదే విధంగా ఇంగ్లీష్ నూతన సంవత్సరం కావడంతో అమ్మవారి ఆలయానికి జనం పోటేత్తారు.అమ్మవారి ఆలయానికి జనం అధికంగా రావడంతో దర్శనానికి కాస్త సమయం పట్టింది. జెడ్పీటిసి మాట్లాడుతూ మన తెలుగు సంవత్సరం ఉగాది అయిన ఇంగ్లీష్ నూతన సంవత్సరాన్ని కూడా మనం ఓ పండుగలాగ జరుపుకుంటామని అందరు అమ్మవారి ఆశీస్సులతో నియోజక వర్గంలోని ప్రజలు అష్ట ఐశ్వర్యాలు కలిగి సుఖ శాంతులతో ఉండాలని ఆమే అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ మల్లేశం , దర్మకర్తలు లింగా గౌడ్ , రమేష్ గుప్తా, సంజీవ , టిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన చేప పిలలు ఎదగడం లేదంటూ నిరసన

- **హవేలిఘనపూర్ మత్స్యకారుల ఆందోళన**



చేరువులో పట్టిన చేపలు



నిరసన తెలుపుతున్న మత్స్యకారులు

హవేలిఘనపూర్ , జనవరి 1 , మనం న్యూస్ , తెలంగాణ ప్రభుత్వం మత్స్య కారులకు చేప పిల్లలను సబ్సిడిపై అందించగా నాలుగు మాసాలు గడుస్తున్న ఎదగడం లేదంటు మత్స్యకారులు ఆందోళనకు దిగారు.సోమవారం హవేలిఘనపూర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద మత్స్యకారులు చేరువులోని చేపలను పట్టి నాలుగు మాసాలు గడుస్తున్న పెరగడం లేదంటు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ప్రభుత్వం నాసి రకం చేప పిల్లలను పంపిణి చేయడం వల్లనే అవి ఇప్పటికి ఎదుగుదల కాలేదని ఆవేధన వ్యక్తం చేశారు.సొసైటిలో 56 మంది మత్స్యకారులం ఉన్నామని మాకు అందించిన చేపలు నేటికి కిలో పై కావల్సిన 100 గ్రాములు కూడా కాలేదని మత్స్యకారులు ఆరోపించారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

కోహెడ, జనవరి 01, మనం న్యూస్: మండలంలోని పూసల కులస్థులు సీఎం చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా పూసల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం హజరై సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఆనంతరం ఆయన మాట్లాడుతూ హైదరబాద్‌లోని కోకాపేటలో జరిగిన గొల్ల కుర్మల సంక్షేమ సంఘం భవనం భూమి పూజత్సోవ కార్యక్రమంలో సీఎం కేసీఆర్ పూసల కులస్థుల అభివృద్ధికి కృషి చేస్తా అనడం హర్షనీయమన్నారు.ఇచ్చిన మాటను త్వరలోనే నిజం చేయలాని ఆయన కోరారు.2015 లోనే కేంద్ర ప్రభుత్వం బికురామ్ జీ ఇదాతే సారథ్యంలో విముక్తి సంచార జాతుల డిఎన్‌టి,ఎన్‌టి కమీషన్ వేసి వేయడం జరిగిందని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రం కూడా కమీషన్ వేసి 36 కులాలను మాత్రమే సంచార జాతులుగా ఉన్నట్లుగా గుర్తించరన్నారు.కమీషన్ వేసినప్పటికి పూసల కులస్థులకు ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేదన్నారు.సీఎం కేసీఆర్ పూసల కులస్థులను ఎంబీసిలో చేర్చి అభివృద్ధి చేస్తా అని హమీ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కోహెడ ఉపసర్పంచ్ ఖమ్మం రమేష్,నాయకులు చేను తిరుపతి, తుపాకుల శ్రీనివాస్,ఖమ్మం రాజు,తుపాకుల లక్ష్మణ్,ముద్రకోల రమేష్,కోనేటి కుమార్,సతీష్,గుంటిపల్లి సుధాకర్ తదితరులున్నారు.

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెరాస శ్రేణులు



ఎమ్మెల్యే వొడితలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పుతున్న తెరాస శ్రేణులు

కోహెడ, జనవరి 01, మనం న్యూస్: హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌కు కోహెడ మండల తెరాస నాయకులు సోమవారం ఎమ్మెల్యే స్వగహంలో పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎంపీపీ ఉప్పుల స్వామి,జడ్‌పిటీసి పొ న్నాల లక్ష్మణ్,తెరాస జిల్లా నాయకుడు భీంరెడ్డి రాజిరెడ్డి,ఎంపిటీసి తిప్పారపు నాగరాజు,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట ఆంజనేయు లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ తడకల రాజిరెడ్డి,తెరాస మం డల యువత అధ్యక్షుడు జాలిగం శంకర్,నాయకులు సర్వర్,చుంచు శ్రీనివాస్, బత్తిని తిరుపతి గౌడ్ తదితరులున్నారు.

24 గంటల విద్యుత్‌పట్ల టీఆర్ఎస్ నాయకుల హర్షం

మిరుదొడ్డి, జనవరి 1, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో రైతాంగానికి వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంటు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అందించడంపట్ల మిరుదొడ్డి టీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం నాడు మిరుదొడ్డిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మొదటి నుండి అన్నదాతకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, విశేష కృషి చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి, భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న దుబ్బాక శాసనసభ్యులు సోలిపేట రామలింగారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బలిజ రమేష్, ఎంపిటిసి గొట్టం బైరయ్య, టీఆర్ఎస్ మండల కార్యదర్శి గొట్టం స్వామి, టీఆర్ఎస్‌వి నాయకులు అస్క స్వామి, టీఆర్ఎస్ నాయకులు కూచిగారి భూమరాజయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

నేడు సిద్దిపేటకు రానున్న బీజేపీ జాతీయ కార్యదర్శి



విలేకరులతో మాట్లాడుతున్న మోహన్‌రెడ్డి

సిద్దిపేట టౌన్, జనవరి 1, మనం న్యూస్ః నేడు సిద్దిపేటలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొనడానికి బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి కైలాశ్ విజయ్ వరీయ సిద్దిపేటకు రానున్నారని జిల్లా బిజేపి ప్రధాన కార్యదర్శి గంగాడి మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ నాయకులతోపాటు రాష్ట్ర నాయకులు కూడా రానున్నారని, వీరంతా పొన్నాలలో జరిగే బూత్ కమిటీల సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా నాయకులు, మండలాల నేతలు, పార్టీ కార్యకర్తలు అందుబాటులో ఉండి బూత్ కమిటీల సమావేశాలను విజయ వంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఎద్దు యాదగిరి, వంగ లింగారెడ్డి, మార్కండేయులు, భూమేష్‌గౌడ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి, జనవరి 1, మనం న్యూస్ః నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మిరుదొడ్డి మండల టీఆర్ఎస్ నాయకులు సిద్ది పేటలోని దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి స్వగృహంలో సోమవారం శాసనసభ్యులు సో లిపేట రామలింగారెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తె లిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిరుదొడ్డి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డికి ఎల్లవేళలా తాము రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దార స్వామి, టీ ఆర్ఎస్ మండల బిసి సెల్ అధ్యక్షులు సిరినేని వెంకటయ్య, టీఆర్ఎస్ నాయ కులు ఐ. ఎల్లం, అందె లింగం, జ్ఞానేశ్వర్, లింగంతోపాటు తదితర టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



రెడ్డి సంఘం క్యాలండర్ ను అవిష్కరిస్తున్న దశ్యం

రెడ్డి సంఘం క్యాలండర్ఆవిష్కరణ

కోహెడ, జనవరి 01, మనం న్యూస్ః మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో రెడ్డి సంఘం నూతన క్యాలండర్‌ను సోమవారం రెడ్డి సంఘం మండలనాయకులు అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐలేని మల్లిఖార్జున్ రెడ్డి,మండల అధ్యక్షుడు రామంచ రాంచంద్రారెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు నీలం సురేందర్ రెడ్డి,యూత్ రాష్ట్ర అసోసియెట్ అధ్యక్షుడు గవ్వ వంశీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఇట్టిరెడ్డి నరసింహారెడ్డి తదితరులున్నారు.

అయ్యప్పస్వామి మహాపడిపూజ



నంగునూరు, జనవరి 1, మనం న్యూస్: మండల కేంద్రమైన నంగునూరులోని కోడూరి సురేష్ గృహంలో గురు స్వాములు కోల రమేష్ గౌడ్, మోర అంజయ్య ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పమాలాధారులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం శబరిలో ప్లాస్టిక్‌ను వాడమని స్వాములు ప్రతిజ్ఞ చేశారు.

చాముండేశ్వరి ఆలయం భక్తుల రద్దీ



అమ్మవారి దర్శనానికి క్యూ కట్టిన భక్తులు

చిలిప్‌చెడ్ , జనవరి 1 , మనం న్యూస్:చిలిప్‌చెడ్ మండల పరిధిలోని చిట్కూల్ గ్రామ మంజీరా నది వద్ద ఉన్న చాముండేశ్వరి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు.మంజీరా ఒడ్డున పుణ్య స్నానాలు ఆచరించారు. సిద్దిపేట మెదక్ , సంగారెడ్డి జిల్లాల నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

ముగ్గులతో నూతన సంవత్సరానికి స్వాగతం



ముగ్గులు వేస్తున్న చిన్నారులు

రేగోడ్ , జనవరి 1 , మనం న్యూస్:మండల కేంద్రమైన రేగోడ్‌లో చిన్నారులు 2018 నూతన సంవత్సరాన్ని ముగ్గుల వేసి స్వాగతం పలికారు.రేగోడ్ గ్రామానికి చెందిన దుర్గా మాత వీదిలోని చిన్నారులు ఉదయాన్నే తమ ఇంటి ముందు రంగుల రంగులతో ముగ్గులను అందగా వేసి 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.ఈ సమాజంలో వాట్సప్‌ల ద్వారా , ఫేస్‌బుక్‌ల ద్వారా ఒకరిని ఒకరు ఫోన్‌ల ద్వారా నూతన ఎవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటున్న తరుణంలో చిన్నారులు తమ వాకిళ్ళ ముందు వెళుతు వస్తున్న ఉన్న గ్రామస్తులకు తమ ముగ్గుల ద్వారా నూతన సంవత్సన శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యవకుడి మృతి



సాయికుమార్‌గౌడ్

(ఫైల్ ఫోటో)

నంగునూరు, జనవరి 1, మనం న్యూస్: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన మండల కేంద్రమైన నంగునూరులో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. నంగునూరు శివారులోని తేల్లకుంట బావి వద్ద ఆటో అదుపుతప్పి కింద పడిపోవడంతో మద్దూరు మండలం జాలపల్లి గ్రామానికి చెందిన ఐరేని సాయికుమార్‌గౌడ్ (19) కిందపడడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. అన్న రాజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు రాజ్‌గోపాల్‌పేట్ ఏఎస్ఐ శంకర్‌నాయక్ కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేపడుతున్నారు.

వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టాలి

- నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి



కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే

దుబ్బాక రూరల్, జనవరి 1, మనం న్యూస్: కొత్త సంవత్సరం సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని, వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ సోలిపేట రామలింగారెడ్డి అన్నారు. ఆదివారం దుబ్బాక మినీ ట్యాంక్‌బండ్‌పై నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుబ్బాక మండల కేంద్రం తోపాటు, మండల పరిధిలోని ఆయా మండలాల టీఆర్ఎస్ నాయకులు, ప్రజలతో కలిసి కేకు కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ కలిసి రావాలని, 24 గంటల కరెంటుతో వ్యవసాయదారు లు రెండు పూటలా పంటలు పండించాలని ఆయన ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గుండెల్లి యెల్లారెడ్డి, జెడ్పిటిసి వేల్పుల గౌతమి మహేష్, టీఆర్ఎస్ నగర పార్టీ అధ్యక్షులు ఆస స్వామి, ఆత్మ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి సంజీవరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు రొట్టె రమేష్, ఇస్తారిగల్ల స్వామి, కొట్టె ఇందిర, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జీడిపల్లి రవి, పండు, బండి రాజు, పర్స కష్ణ, గజం కళ్యాణ్, గుడికందుల రాజిరెడ్డి, యాదగిరి గౌడ్, మల్లాయపల్లి మాజీ సర్పంచ్ మల్లేశం గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు కేకు తినిపిస్తున్న జెడ్పీటీసీ



ఎమ్మెల్యేతో పట్టణ యువకులు

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

- సీపీఎస్ విధానంపై అసెంబ్లీలో చర్చించాలి

మిరుదొడ్డి, జనవరి 1, మనం న్యూస్: టిపిటిఎఫ్ మిరుదొడ్డి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి స్వగృహంలో టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఉపాధ్యాయులకు ఉన్నటువంటి సమస్యలను దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డి దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు అందె రాంచంద్రం మాట్లాడుతూ సిపిఎస్ విధానంపై అసెంబ్లీలో చర్చించాలని దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డిని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పొన్నమల రాములు, మిరుదొడ్డి మండల టిపిటిఎఫ్ నాయకులు కుర్ర యాదగిరి, శ్రీలత, ర్యాకం మల్లేశం, అమరేందర్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీనాథ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, షకీల్, మల్లేశంతోపాటు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

ఘనంగా నర్సారెడ్డి జన్మదిన వేడుకలు



నర్సారెడ్డి జన్మదినం సందర్భంగా కేకు కట్ చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు



కేకు కట్ చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

గజ్వేల్, జనవరి 1, మనం న్యూస్: కార్యకర్తగా ప్రజాసేవ ప్రారంభించి సర్పంచ్, ఎంపిపి, డిసిసిబి చైర్మన్, ఎమ్మెల్యేగా, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ చైర్మన్‌గా నర్సారెడ్డి ప్రజాసేవ చేస్తున్నారని టీఆర్ఎస్ నేతలు, టిఎన్ఆర్ యూత్ సభ్యులు అన్నారు. ఆర్టీసి చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం యువ నాయకుడు సురేష్ ఆధ్వర్యంలో పాత తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నా యకులు ఎన్‌సి. రాజమౌళి గుప్త, ఊడె కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ ప్రజాసేవలో యువనాయకుడిగా నర్సారెడ్డి ఎన్నో పదవులు చేపట్టారని, గజ్వేల్ శాసనసభ్యునిగా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ చైర్మన్‌గా బాధ్యతలు నెరవేరుస్తున్నారని, కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసి నర్సారెడ్డి మరెన్నో పదవులు పొందాలని ఆశించారు. టిఎన్ఆర్ యూత్ సేవ ఆధ్వర్యంలో ఆర్టీసి చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి జన్మదినం సందర్భంగా టిఎన్ఆర్ యువసేన అధ్యక్షుడు సమీర్ ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్‌లోని ఆశాజ్యోతి ఆశ్రమంలో నర్సారెడ్డి జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసి పండ్లను పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి చిన్న మల్లయ్య, జెడ్పిటిసిలు వెంకటేశం గౌడ్, రాంచంద్రం, పార్టీ నేతలు నాయిని యాదగిరి, సాజిద్, రహీం, మహిపాల్‌రెడ్డి, నక్కడ్డి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలంలో తాగునీటి సరఫరా బంద్

నంగునూరు, జనవరి 1, మనం న్యూస్: కొండపాక మండల కేంద్రం వద్ద హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బి నిర్వహణ కోసం నంగునూరు మండలానికి నేడు నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేష్ తెలిపారు. తిరిగి మంచి నీటి సరఫరా బుధవారం నుండి పునరుద్ధరించబడుతుందన్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఒకరోజు సహకరించాలని కోరారు.

ప్రారంభమైన మోతి మాత ఉత్సవాలు







జహీరాబాద్, జనవరి 1, మనం న్యూస్ః నియోజకవర్గం పరిధిలోని మొగుడంపల్లి మం డలం ఉప్పర్‌పల్లి తండా సమీపంలో వెలసిన శ్రీశ్రీశ్రీ మర్యామ్మ మోతి మాత 23వ జాతర ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమై నాయి. వివిధ రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాధిగా భక్తులు తరలి వచ్చి మోతిమాతను దర్శించుకున్నారు. సోమవారం ఉద్యమం ద్వ జారోహణ కారయక్రమం అంగరంగా వైభా వంగా ర్వహించారు. సోమవారం వివిధ ప్రాం తాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించారు.

చల్లంగా చూడమ్మ - మళ్ళీ వస్తాం



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం



ఏడుపాయలలో పోటెత్తిన భక్త జనం

పాపన్నపేట , జనవరి 1 , మనం న్యూస్ , సోమవారం కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని పాపన్నపేట మండలం ఏడు పాయల వన దుర్గ భవాని ఆలయం భక్తులతో పోటేత్తింది.నూతన సంవత్సరం రోజు అమ్మవారిని దర్శించుకుంటే ఏడాది పాటు సుఖ సంతోషాలతో వర్ధిల్లుతామని భక్తుల నమ్మకం .దీంతో సోమవారం ఏడుపాయలకు ఉదయం నుండే భారిగా తరలి వచ్చారు.హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని నలు మూ లల నుండే కాకుండా ఆంధ్ర ప్రదేశ్ , మహారాష్ట్ర , క ర్ణాటక నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. మంజీరా పాయలలో పుణ్య స్నానాలు ఆచరించిన భ క్తులు అమ్మవారిని దర్శించు కున్నా రు.భక్తులు భారిగ త రలిరావడంతో దుర్గమ్మ దర్శనానికి గంటల వ్యవధి పట్టింది.ఎటు చూసిన భక్త జనం పోటేత్తడంతో మహా శివరాత్రి జాతరను తలపించింది.అయితే భక్తులు ఏ డుపాయలకు వాహనాలలో రావడంతో ఎక్కడికక్కడ రహదారులు జామయ్యాయి.దీంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారు.కోట్ల రూపాయల ఆదాయం ఉన్న ఈ ఆలయం వద్ద ఇబ్బందులు తప్పడంలేదని భక్తులు ఆరోపించారు. బారిగ భక్తులు వచ్చినప్పటికి పాలక మండలి కాని దేవాదయ శాఖ కాని ట్రాఫిక్ నిబంధనలు ఏర్పాటు చేయకపోవడంతో వాహనాల చోదకులు అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారు.

ఉత్సాహం... ఉల్లాసం..





మాజిద్‌కు మ్యాన్ ఆఫ్ దిమ్యాచ్ అందజేస్తున్న టిటిఎల్ ప్రతినిధులు

సిద్దిపేట, జనవరి 1, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట మినీ స్టేడియానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి, వారిలో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి హెచ్‌సిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జి. వెంకటస్వామి మెమోరియల్ తెలంగాణ టి 20 లీగ్ మ్యాచ్‌లలో గ్రామీణ ప్రాంత క్రీడాకారులు అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఆకట్టుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికితీయడమే లక్ష్యంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జి. వెంకట్‌స్వామి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో తెలంగాణ టి 20 క్రికెట్ లీగ్‌ను నిర్వహిస్తున్నారు. రెండవ రోజైన సోమవారంనాడు సిద్దిపేట మినీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో కామారెడ్డి, నిజామాబాద్ జిల్లా జట్లు తలపడ్డాయి. మొదటగా బ్యాటింగ్ చేసిన నిజామాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 147 పరుగులు చేసింది. ఇందులో జట్టు సభ్యుడైన వాజిద్ 53 పరుగులతో అర్ధసెంచరీ పూర్తి చేసుకోగా, సత్య 31 పరుగులతో సత్తా చాటాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన కామారెడ్డి జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లను కోల్పోయి కేవలం 131 పరుగులకు మాత్రమే పరిమితం కావడంతో మ్యాచ్‌ను చేజార్చుకుంది. కామారెడ్డి జట్టులో మహేందర్ 26 పరుగులు, వివేక్ 24 పరుగులుచేసి జట్టుకు విజయం చేకూర్చేందుకు చివరివరకు చేసిన ప్రయత్నం ఫలించలేదు. మాజిద్ 4 వికెట్‌లు, మినాజ్ 3 వికెట్‌లు తీసి నిజామాబాద్ జట్టు పతనాన్ని శాసించారు. మ్యాచ్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మాజిద్ మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఎంపికకాగా అతనికి రూ. 1000 నగదు బహుమతిని సిద్దిపేట క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ మల్లికార్జున్, నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ సురేష్, అమీర్ జానీలు అందజేశారు. మ్యాచ్ ప్రారంభానికి ముందు జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి రాంరెడ్డి, మంత్రి హరీష్‌రావు ఓఎస్‌డి బాల్‌రాజు పాల్గొని క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేయడంతోపాటు టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు.

ఖేడ్ అన్ని రంగాలలో అభివృద్ధికి కృషి

• నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

• నిజాంపేటలో డబుల్‌బెడ్‌రూంల నిర్మాణానికి శంకుస్థాపన



మండల వనరుల కేంద్రానిక శంకుస్థాపన నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

నారాయణఖేడ్, జనవరి1, మనం న్యూస్ ః ఖేడ్ నియోజకవర్గాన్ని విద్యా, వైద్యం, పారిశుద్ధ్యం, నిరుద్యోగ నిర్మూలన, సంక్షేమ పథకాలు అందజేత, రోడ్ల నిర్మాణం, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం, సాగు, తాగు నీరు అందజేత, తదితర రంగాలలో అభివృద్ది పరిచి నియోజకవర్గ ప్రజలకు సేవకునిగా పనిచేస్తానని ఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నాగల్‌గిద్దా, సిర్గాపూర్ మండల కేంద్రాలలో రూ.31లక్షలతో మండల వనరుల కేంద్రాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.

రెండు పడక గదుల నిర్మాణానికి భూమిపూజ



డబుల్‌బెడ్‌రూంల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

ఖేడ్ మండల పరిధిలోని నిజాంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఇళ్లు లేని నిరుపేదల స్వంతిటి కల నెరవేర్చేందుకు 80 రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఖేడ్ పట్టణంలోని అనాథ బాలికల బాలసదనంలో 48మంది విద్యార్థినిలకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసి విద్యార్థినిల సమక్షంలో 2018 నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించిన అనంతరం విద్యార్థులతో కలిసి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు, విద్యార్థుల బాగోగులు, చదువు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

గొర్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నాగల్‌గిద్దా మండల కేంద్రంలో 52మంది గొల్లకుర్మలకు మంజూరైన 52 యూనిట్ల గొర్లను ఎమ్మెల్యేను పంపినీ చేశారు. గొల్లకుర్మల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం 75శాతం సబ్సిడీతో గొర్లను పంపిణీ చేస్తుందన్నారు. బీసీ, ఎంబీసీ వర్గాల అభివృద్దికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే



మహాపడిపూజలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

అయ్యప్ప దీక్షదారులు అతిపవిత్రంగా భావించే మహాపడిపూజ ఖేడ్ పట్టణంలోని అశోక్‌కుమార్‌శెట్కార్ ఫాంహౌస్‌లో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే తెల్లటి దవల వస్త్రాలు ధరించి , ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్షదారుల ఆశీస్సులను పొందారు.

ఆర్టీసీ పనితీరును పరిశీలించిన ఎమ్మెల్యే

ఖేడ్ నియోజకవర్గంలోని, పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలగరాదన్న ఉద్దేశ్యంతో ఆర్టీసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బస్సుల వివరాలు, ప్రయాణికులకు కలుగుతున్న ఇబ్బందులు ప్రత్యేక్షంగా తెలుసుకునేందుకు రాజీవ్‌చౌరస్తాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ జనాభా, వాహనాల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండడంతో రోడ్లు ఇరుకుగా ఉండడం వల్ల ప్రజలకు, ప్రయాణికులకు, దుకాణ దారులకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. వివిధ గ్రామాల నుంచి పట్టణంలోకి విచ్చలవిడిగా ఆటోలు, తుఫానులు లాంటి ప్రైవేట్ వాహనాలు చౌరస్తాల వద్ద ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. ఖేడ్ పట్టణ పోలీసు అధికారుల సహాయంలో వివిధ రూట్ల నుంచే వచ్చే ఆటోలను గ్రామ శివారులో నిలపడమే కాకుండా లోకల్ ఆటోల పేరుతో ఖేడ్ పట్టణంలో రూ.5లకే ప్రయాణించే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. హైదరాబాద్, విజయవాడ పట్టణాలకు వెళ్లే బస్సులు రాజీవ్‌చౌరస్తాలో చాలాసేపు నిలపడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బస్టాండ్‌లో మాత్రమే ఎక్కువ సేపు సమయం కేటాయించాలని సూచించారు. కార్యక్రమాలలో ఖేడ్ ఇంచార్జి సర్పంచు నజీబ్, ఎంపీటీసీలు ముజమిల్, రామకృష్ణ, ఏఎంసీ వైస్ చైర్మన్ బాసిత్, నాయకులు వెంకటరామిరెడ్డి, రవీందర్‌నాయక్, గణపతి, మోహన్‌రావు, కృష్ణమూర్తి, శివాజీరావు, రాంచందర్, మానిక్‌రెడ్డి, సంగప్పపాటిల్, అశోక్‌శెట్కార్, గోపాల్, రాజు, శ్రీను, సాయిరెడ్డి, జగన్ , ఎంఈఓ శంకర్, వెంకటేశంగుప్తా, బాలసదనం సూపరిటెండెంట్ విజయలక్ష్మి, ఐసీడీఎస్ రాజు, సిర్గాపూర్ సర్పంచు మనీష్‌పాటిల్, ఎంపీటీసీలు సంజీవన్‌రావు, రాజు, తదితరులు పాల్గొన్నారు.